# కరీంనగర్ వార్త



కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

శనివారం 21, సెప్టెంబర్ 2024 16 పేజీలు


## తల్లి ఆరోగ్యం... కుటుంబ సంక్షేమానికి నాంది

### అంగన్వాడీల్లోనే చిన్నారులకు మనోవికాసం.. కలెక్టర్ పమేలా సత్పతి




2లో...

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త: ప్రతి కుటుంబంలో తల్లి ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సుభిక్షంగా, సుఖ సంతోషాలతో సంక్షేమానికి నాంది పలుకుతుందని, అదేవిధంగా చిన్నారుల మనోవికాసం ఆట, పాటలతోనే అంగన్వాడీ కేంద్రాలలో మనోవికాసం చిగురిస్తుందని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.

## దసరా కానుకగా సింగరేణి కార్మికులకు

# 33శాతం లాభాల బోనస్

- దసరా కానుకగా సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల బోనస్
- ప్రకటించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క
- 2023-24లో సింగరేణి మొత్తం నికర లాభాలు రూ.4701 కోట్లు
- రూ.2,2412 కోట్లలో 33శాతం (796 కోట్లు) లాభాల బోనస్‌గా ప్రకటన
- సగటున ఒక్కో కార్మికునికి రూ.1.90లక్షల రూపాయల లాభాల బోనస్
- రూ.2829 కోట్లతో సింగరేణి భవిష్యత్, వ్యాపార విస్తరణకు ప్రణాళికలు
- తొలిసారిగా పొరుగు సేవల సిబ్బందికి లాభాల బోనస్ చెల్లింపునకు నిర్ణయం
- సగటున ఒక్కొక్కరికి రూ.5వేల వరకు చెల్లింపు
- సింగరేణి కార్మికుల పని తీరును, సంస్థ ప్రగతిని కొనియాడిన సిఎం, డిప్యూటీ సిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త: సింగరేణి కార్మికులకు దసరాను పురస్కరించుకొని తెలంగాణ ప్రభుత్వం తీపి కబురు అందించింది. గత ఆర్థిక సంవత్సరం (2023-24) సింగరేణి సాధించిన 4701 కోట్ల రూపాయల లాభాలలో సంస్థ వ్యాపార విస్తరణ ప్రణాళిక కోసం రూ.2,289 కోట్లు కేటాయించగా, మిగిలిన 2412 కోట్ల రూపాయలపై 33శాతాన్ని లాభాల వాటా బోనస్‌గా కార్మికులకు చెల్లించచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. హైదరాబాద్‌లోని సచివాలయంలో శుక్రవారం రాష్ట్ర మంత్రి మండలి సభ్యులతో సమావేశాన్ని నిర్వహించి సింగరేణి లాభాల బోనస్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. 33శాతం లాభాల వాటాగా 796 కోట్లను కార్మికులకు లాభాల వాటాగా చెల్లిస్తుండగా, దీన్ని ద్వారా ఒక్కొక్క కార్మికుడు సగటున 1.90లక్షల రూపాయలు అందుకోనున్నాడు. అయితే సింగరేణి చరిత్రలో ఇదే అత్యధిక లాభాల వాటా బోనస్‌గా నిలువనుంది. అంతేగాకుండా సింగరేణి చరిత్రలోనే తొలిసారిగా సంస్థలో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కూడా లాభాల బోనస్‌ను వర్తింపజేస్తున్నట్లు వారు తెలిపారు.

2 లో..



## పాఠ్యాంశాలపై విద్యార్థులతో నిత్య సాధన చేయించాలి

### ఎల్లారెడ్డిపేట, అక్కపల్లి విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్



2లో...

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త: పాఠశాలల్లో ఆయా సబ్జెక్ట్‌లలోని పాఠ్యాంశాలపై విద్యార్థులతో నిత్య సాధన చేయించాలని ఉపాధ్యాయులకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్కపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

## వైద్య సేవలకు ప్రభుత్వ ఉద్యోగుల

# అవస్థలు




2లో...

- అందని నగదు రహిత వైద్య చికిత్స
- గత కొన్ని ఏళ్ల నుండి అందని బిల్లులు
- బిల్లులకై ఆసుపత్రుల యజమాన్యాలు ఎదురుచూపులు
- ఉద్యోగులు డబ్బులు కడితేనే వైద్య సేవలు
- జిల్లాలో సుమారు 30 వేల మంది ఉద్యోగులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ఉద్యోగుల, ఉపాధ్యాయుల, పెన్షనర్ల ఆరోగ్య పథకం అటకెక్కింది. నగదు రహిత వైద్య సేవలు అందక ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షన్‌దారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నగదు రహిత ఆరోగ్య కార్డుతో వైద్యం చేయడానికి ప్రైవేట్, కార్పొరేట్ ఆసుపత్రులు ఏమాత్రం ఆసక్తి చూపడం లేదు. డబ్బులు చెల్లించలేనిదే అడ్మిట్ చేసుకోవడం లేదని ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు వాపోతున్నారు.

# వైద్య సేవలకు ప్రభుత్వ ఉద్యోగుల అవస్థలు

మొదటి పేజీ తరువాయి...

పదేళ్లుగా ఈ పరిస్థితి కనుగొనడంపై గత ప్రభుత్వం దృష్టిపెట్ట లేదని,ప్రస్తుత కొత్త ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్న ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు కార్య రూపం కోసం ఎదురు చూస్తున్నారు.ఈహెచ్ఎస్ పరిధిలో జగిత్యాల జిల్లాలో 30 వేలకు పైగా మంది ప్రభుత్వ ఉద్యోగులు,ఉపాధ్యాయులు పెన్షనర్లు ఉన్నారు.వారి కుటుంబ సభ్యులతో కలిసి మొత్తం 60 వేలకు పైగా మంది ఈ పథకంలోకి వస్తారు.ఈహెచ్ఎస్ కార్డు చూపిస్తే ప్రైవేట్ ఆసుపత్రుల్లో కూడా ఫీజులేమి తీసుకోకుండానే అడ్మిషన్ ఇచ్చి వైద్యం చేయాలనేది ఈ పథకం ఉద్దేశం.కాగా ఆసుపత్రులకు ఆ సొమ్మును ప్రభుత్వమే చెల్లిస్తుంది.అయితే ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో ఆసుపత్రులు నగదు రహిత వైద్యం అందించడంపై ఆసక్తి చూపడం లేదు.దాదాపు 500 కోట్ల మేర బిల్లులు చెల్లించాల్సి ఉందని,అందుకే మేము నగదు రహిత వైద్యం చేయబోమని ప్రైవేట్ యాజమాన్యాలు చెబుతున్నారు.రియింబర్స్ మెంట్‌తో మరింత సమస్యలు వస్తున్నాయని,రూ.10 లక్షలు బిల్లు అయితే రూ.1.5 లక్షలు మాత్రమే వెనక్కి ఇస్తున్నారని అది కూడా ఆరేడు నెలల నుంచి రెండేళ్ల సమయం పడుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్‌కు ఏటా రూ.30 వేల నుండి 50 వేల వరకు ప్రీమియం కట్టాల్సి వస్తుందని వాపోతున్నారు.గత ప్రభుత్వం జారీ చేసిన హెల్త్‌కార్డులు నామ్‌కే వాస్తేగా మారాయే తప్ప ఎలాంటి ఉపయోగం లేదు.ఇప్పటికైనా దీనిపై దృష్టిసారించి అన్ని ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత ఆరోగ్య సేవలు అందించేలా చూడాలని జిల్లాలోని ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు కొత్త ప్రభుత్వంను కోరుతున్నారు.

**నగదు రహిత వైద్యం అందేలా ప్రభుత్వం చూడాలి.**

**హరి అశోక్‌కుమార్,జిల్లా అధ్యక్షుడు**

**తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా**

గత ప్రభుత్వంలో ఇచ్చిన ఆరోగ్య కార్డులను కార్పొరేట్ ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి.ముందుగా డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేస్తున్నారు.రియింబర్స్ మెంట్‌లో రూ.10 లక్షల బిల్లు అయితే రూ.1 లక్ష లక్షన్నర వరకు మాత్రమే మంజూరు కావడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాము.ఉద్యోగులు,ఉపాధ్యాయులు,పెన్షనర్లు తమ మూల వేతనంలో ఒక శాతం ప్రీమియం చెల్లిస్తామని టీ ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్ల జెఎసి గత ప్రభుత్వంకు వినతిపత్రం సమర్పించినా అమలుకు నోచుకోలేదు. ప్రస్తుత కొత్త ప్రభుత్వంకు సైతం టీ ఉద్యోగుల రాష్ట్రం జెఎసి చైర్మన్ మారం జగదీశ్వర్ ఆద్వర్యంలో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్‌రాజ నర్సింహాకు ఈహెచ్ఎంస్ విధానం మార్చాలని వినతిపత్రం అందజేశాము. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,స్పందించి అన్ని కార్పొరేట్ ప్రభుత్వ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యం అందేలా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం.



# దసరా కానుకగా సింగరేణి కార్మికులకు 33శాతం లాభాల బోనస్





మొదటి పేజీ తరువాయి...

**గతంలో కంటే రూ.85కోట్లు అధికం:** 2022-23 ఆర్థిక సంవత్సరంలో లాభాల వాటా కింద ప్రకటించిన 32శాతంతో రూ.711 కోట్లను కార్మికులకు పంపిణీ చేయగా, ఇప్పుడు 33శాతంతో రూ.796 కోట్లు పంపిణీ చేస్తున్నారు. ఇది అప్పటి కన్నా రూ.85కోట్లు అధికం. నాడు లాభాల బోనస్ రూ.2782 - నేడు దాదాపు రూ.2లక్షలు: 1990 దశకంలో తీవ్ర నష్టాల్లో ఉన్న సింగరేణి సంస్థను కార్మికులు, అధికారులు సమష్టిగా కృషి చేసి లాభాల బాట పట్టించారు. ఈ నేపథ్యంలో కార్మికులకు లాభాల్లో వాటి ఇచ్చి ప్రోత్సహించాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయించింది. 1999-2000 సంవత్సరంలో తొలిసారి నాడు రూ.300 కోట్ల రూపాయల లాభాల్లో 10శాతం అంటే 30 కోట్లను లాభాల వాటా బోనస్‌గా ప్రకటించారు. నాడు కంపెనీలో ఉన్న ఒక లక్ష 8వేల మంది కార్మికులకు ఒక్కొక్కరికి సగటున 2,782 రూపాయలను లాభాల వాటాగా పంపిణీ చేశారు. ఈ సంప్రదాయం ఏ దేశంలో ఏ ప్రభుత్వ రంగ సంస్థలో కూడా లేదు. ఈ విధంగా క్రమంగా ఈ ఏడాది సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 33వాతం లాభాల వాటా బోనస్‌గా ప్రకటించడం వలన మస్టర్లు అధికంగా ఉన్న కార్మికులు రూ.2.5లక్షలకు పైగా బోనస్ అందుకునేందుకు అవకాశం ఉంది. అయితే సగటున మాత్రం 1.90 రూపాయలను కార్మికులు అందుకోనున్నారు. కాంట్రాక్టు, ఒప్పంద కార్మికులకు కూడా లాభాల బోనస్: సింగరేణి చరిత్రలో తొలిసారిగా ఈ ఏడాది పొరుగు సేవల కింద పని చేస్తున్న కాంట్రాక్టు, ఒప్పంద కార్మికులకు కూడా లాభాల బోనస్ చెల్లించాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క మల్లు ప్రకటించారు. కంపెనీలో 25వేల మంది వరకు కాంట్రాక్ట్, పొరుగు సేవల సిబ్బంది పని చేస్తున్నారు. దీంతో సగటున రూ.5వేల వరకు లాభాల బోనస్‌ను కాంట్రాక్టు కార్మికులు పొందే అవకాశ ఉంది.

**బహుముఖ వ్యాపార విస్తరణ:** ఈ ఏడాది వచ్చిన రూ.4701 కోట్ల రూపాయల లాభాలలో రూ.2289 కోట్ల రూపాయలను కంపెనీ విస్తరణ, అభివృద్ధి పనుల కోసం కేటాయిస్తున్నట్లు డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఇందులో భాగంగా సోలార్ విద్యుత్‌ను 1000 మెగవాట్లకు పెంచాలని, రామగుండంలో 500 మెగవాట్ల పంపుడ్ స్టోరేజీ ప్లాంట్‌ను ఏర్పాటు చేయాలని, ప్రస్తుత 1200 మెగవాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రంలో మరో 800 మెగవాట్ల సామర్థ్యం గల సూపర్ క్రిటికల్ థర్మల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, రామగుండంలో తెలంగాణ జెన్‌కో భాగస్వామ్యంలో 800 మెగవాట్ల ప్లాంట్‌ను, ఒడిశాలో 2400 మెగవాట్ల సామర్థ్యం కలిగిన సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్లాంట్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించామని, దీనికి సంబంధించి ప్రణాళికలను రూపొందించి ముందుకెళ్తున్నట్లు తెలిపారు. వ్యాపార విస్తరణ చర్యలతో కంపెనీకి ఉజ్వల భవిష్యత్ ఉందని, కార్మికులు, అధికారులు సమర్థవంతంగా పని చేస్తూ రక్షణ, నాణ్యతతో కూడిన ఉత్పత్తికి కృషి చేసి సంస్థను ఆదర్శవంతమైన కంపెనీగా తీర్చిదిద్దాలని కోరారు. సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్ రావు, జూపల్లి కృష్ణా రావు, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, సీతక్క, ప్రభుత్వ సలహాదారు హర్కార వేణుగోపాల్, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, గడ్డం వినోద్, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, ప్రేం సాగర్ రావు, ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ చిన్నా రెడ్డి, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం, గుర్తింపు సంఘం నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రాతినిధ్య సంఘం నాయకులు జనక్ ప్రసాద్, అధికారుల సంఘం నాయకులు లక్ష్మిపతి గౌడ్, జిఎంలు సుభానీ, రవి ప్రసాద్ తదితరులున్నారు.

# పాఠ్యాంశాలపై విద్యార్థులతో నిత్య సాధన చేయించాలి

మొదటి పేజీ తరువాయి...

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అక్కపల్లిలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలను కలెక్టర్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాలయాల ఆవరణ, టీచర్లు, సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించారు. కట్టెల పొయ్యిపై ఆహార పదార్థాలను తయారు చేయవద్దని నిర్వాహకులకు సూచించారు. వెంటనే సిలిండర్, గ్యాస్ స్టవ్ సమకూర్చాలని అధికారులను ఆదేశించారు. అనంతరం తరగతి గదుల్లోకి వెళ్లే విద్యార్థులకు మ్యాథ్స్, ఇతర పాఠ్యాంశాలపై పలు ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. ఈ సందర్భంగా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, విద్యార్థులందరూ అన్ని సబ్జెక్ట్‌ల్లో రాణించేలా తీర్చిదిద్దాలని, చదవడం, రాయడం, ప్రశ్నించే సామర్థ్యం వచ్చేలా సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. పోటీ పరీక్షల్లో విజయం సాధించేలా బోధించాలని పిలుపునిచ్చారు. ఇక్కడ జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్, తహశీల్దార్ రామచంద్రం, ఎంపిడిఓ సత్తయ్య, ఆయా స్కూల్స్ ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది తదితరులున్నారు.







# తల్లి ఆరోగ్యం... కుటుంబ సంక్షేమానికి నాంది

మొదటి పేజీ తరువాయి...

శుక్రవారం హుజురాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన శుక్రవారం సభ-పోషణ గ్రామ సభ కార్యక్రమానికి కలెక్టర్ పమేలా సత్పతి ముఖ్య అతిథిగా హజరైయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రతి గర్బిణీ స్త్రీ ప్రభుత్వ ఆసుపత్రులలో నెలనెల ఉచితంగా సంపూర్ణ వైద్య పరీక్షలు చేయించుకోవాలని, ప్రభుత్వ అసుపత్రులలో ఖరీదుతో కూడిన స్కానింగ్ వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని, దీని వల్ల మాతృమరణాలు పరిశీలిస్తే.. సమయం ప్రకారం వైద్య పరీక్షలు చేయించుకోకపోవడం వల్ల మరణించిన వారి సంఖ్య ఎక్కువగా ఉండదని కలెక్టర్ పమేలా సత్పతి ఆవేదన వ్యక్తం చేసారు. గర్బిణీ స్త్రీల ఆరోగ్య పరిస్థితి గురించి, స్థానిక అరోగ్య కార్యకర్త, అంగన్వాడీ, ఎఎన్ఎం సిబ్బంది ఎక్కువగా అవగాహన ఉంటుందని, వారి సమక్షంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కావడం క్షేమమని సూచించారు. ప్రతి మంగళ, గురువారాలలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు ప్రభుత్వ ఆసుపత్రులలో నిర్వహిస్తున్నామని, ప్రతి మూడు నెలలకోసరి మహిళలు తప్పక ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. కార్పోరేట్ విద్యాసంస్థలకు ధీటుగా అంగన్వాడీ కేంద్రాలలో చిన్నారులకు ఆట, పాటలతో పూర్వ ప్రాథమిక విద్య బోదిస్తున్నారని, దీనితో చిన్నారులు మనోవికాసం చెందుతుందని, దీనికి చక్కటి ఉదాహరణ పెద్ద పాపయ్యపల్లి అంగన్వాడీ కేంద్రాలు ఆదర్శమని కలెక్టర్ అన్నారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహించే ప్రతి సంక్షేమ కార్యక్రమంపై ప్రజలకు అవగాహన ఉండేలని ఉద్దేశంతోనే ప్రతి గ్రామంలో ప్రతి శుక్రవారం సర్వే ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఆశ, ఎఎన్ఎం, ఆంగన్వాడీ సిబ్బంది గ్రామాలలోని పిల్లలందరికి సమయం ప్రకారం టీకాలు వేయించేలా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని అడిషనల్ కలెక్టర్ ఆధేశించారు. మహిళలకు ఎటువంటి ఆరోగ్య సమస్యలు ఉన్న శుక్రవారం జరిగే సభలో ధైర్యంగా ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. గర్బిణీ మహిళలకు కలెక్టర్ పమేలా సత్పతి నుదుట తిలకం దిద్ది తన చేతుల మీదుగా సీమంతం చేసారు. స్థానిక గ్రామపంచాయితీ ఆవరణలో మొక్కలు నాటిన అనంతరం సమీపంలో ఉన్న బిసి బాలికల వసతి గృహాన్ని కలెక్టర్ సందర్శించి, వారికి ఉన్న సాదక బాదకాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో గదుల పరిశుభ్రతను పరిశీలించారు. విద్యార్థులకు ఇస్తున్న ఆహారంలో మెను అడిగి తెలుసుకున్నారు. వసతులపై హాస్టల్ వార్డెన్‌లను ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ రెవెన్యూ డివిజన్ అధికారి రమేష్‌బాబు, తహసిల్దార్ కనకయ్య, ఎంపిడివో సునీత, జిల్లా సంక్షేమ అధికారి యం సరస్వతి, జిల్లా వైధ్యాధికారి డాక్టర్ సుజాత పలు శాఖల అధికారులు, అంగన్వాడీ టీచర్లు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థినీల పట్ల కళాశాల అధ్యాపకుల అసభ్య ప్రవర్తన

**-తల్లితండ్రుల మందలింపు**

**-క్షమాపణలు కోరిన అధ్యాపకులు**

**-ఇక ముందు అలా జరగదని**

**రాతపూర్వకంగావేడుకోలు**

గంభీరావుపేట, ప్రభాతవార్త:

సమాజానికి మార్గదర్శకంగా ఉండి విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పాల్సిన అధ్యాపకులు సమాజం తలదించుకునేలా విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించారు. గంభీరావుపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న బౌతిక శాస్త్ర, ఇంగ్లీష్ అధ్యాపకులు విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం శుక్రవారం వెలుగుచూసింది. విద్యార్థుల పట్ల గురుతర బాధ్యతగా ఉండి పాఠాలు నేర్పి, సమజానికి బంగారు బాటలు వేయాల్సిన అధ్యాపకులే విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించి, చరవాణిలో అసభ్యకరమైన సందేశాలు పంపించడం చర్చనీయంగా మారింది. గత కొంత కాలంగా కళాశాలలో పనిచేస్తున్న బౌతిశాస్త్ర, ఇంగ్లీష్ అధ్యాపకులు విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడమే కాకుండా, వారి సెల్‌ఫోన్లకు అసభ్యకరమైన సందేశాలు పంపించడం విద్యార్థినీలు వారి తల్లితండ్రులకు తెలుపడంతో కళాశాలలోని అధ్యాపకులను తల్లితండ్రులు నిలదీశారు. గౌర ప్రధమైన వృత్తిలో ఉండి ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడడం ఏమిటని మందలించారు. ఇలాంటి పొరపాటు జరుగదని అధ్యాపకులు తల్లితండ్రులను వేడుకున్నారు. విద్యార్థినీల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన మాట వాస్తవమేనని తప్పు ఒప్పుకోవడంతో పాటు, ఇక ముందు తమ నుంచి ఏలాంటి తప్పు జరుగదని జరిగిన తీరుపై క్షమాపణలు కోరారు. తప్పు జరిగితే పూర్తి బాధ్యత వహిస్తామని ఆ ఇరువురు అధ్యాపకులు తల్లితండ్రుల సమక్షంలో రాతపూర్వకంగా రాసిఇచ్చారు. చదువులకై దేవాలయం లాంటి కళాశాలకు వచ్చే విద్యార్థినీల పట్ల అధ్యాపకులు వ్యవహరిస్తున్న తీరుపై పలువురు మండిపడుతున్నారు.

# అట్రాసిటీ కేసు నమోదు చేసిన రూరల్ పోలీస్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా రూరల్ పోలీస్‌స్టేషన్‌లో 19.09.2024 నాడు మద్యాహ్నం 3.30 గంటలకు జగిత్యాల రూరల్ తిమ్మాపూర్ గ్రామ శివారులోని చిన్నగట్టు హనుమాన్ దేవాలయం వద్ద ఫిర్యాదుదారురాలు గంటల పద్మ భర్త బాలరాజు (50).కుల ఎస్సీమాల, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మహిళా సెక్యూరిటీ గార్డు విద్యానగర్ జగిత్యాల తన తోటి ఆసుపత్రి సిబ్బంది అందరూ కలిసి ఆసుపత్రిలో పనిచేసే స్వీపర్ అయిన మద్దేవేని భాగ్య యొక్క మనవడి పుట్టిన రోజు సందర్బంగా ఆసుపత్రి సిబ్బందికి భోజనాలు పెట్టించగా సిబ్బంది అందరూ వారి డ్యూటీలు అయిపోయాక చిన్నగట్టు హనుమాన్ దేవాలయం వెళ్లి దర్శనం చేసుకొని అనంతరం అక్కడే భోజనం చేస్తుండగా నిందితుడు అయిన కృష్ణ పద్మశాలి అనే వ్యక్తి ఫిర్యాదుదారురాలును,ఆమె ఆసుపత్రి సహోద్యోగులను వారి కులం పేరుతో తిట్టినాడు అని అలాగే మీ అంతు చూస్తా అని బెదిరించినాడు అని ఇట్టి విషయమై గంటల పద్మ ఫిర్యాదు మేరకు కృష్ణ మీద ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయడం జరిగింది.

# హాస్టల్ భవనం పై నుంచి దూకిన విద్యార్థిని

**- చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలింపు**

**- వీర్నపల్లిలో ఘటన**

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



విద్యార్థిని హాస్టల్ భవనం పై నుంచి దూకిన సంఘటన ఎల్లారెడ్డిపేట ఉమ్మడి మండలంలోని వీర్నపల్లిలో చోటు చేసుకుంది. వీర్న



పల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న బంజరు గ్రామానికి చెందిన విద్యార్థినీ అశ్విత శుక్రవారం హాస్టల్ భవనంపై ఎక్కి అక్కడికి నుంచి కిందకు దూకింది. అక్కడే ఉన్న తోటి విద్యార్థులు కేకలు వేయడంతో ఉపాధ్యాయులు వెంటనే బాలికను ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని అశ్విని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. అయితే ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. కాగా హాస్టల్ భవనం పై నుంచి దూకి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థిని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ పరామర్శించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. అదనపు కలెక్టర్ వెంట ఎల్లారెడ్డిపేట ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

# పాఠశాలకు సౌండ్ బాక్స్ వితరణ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం దమ్మన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు సిద్దిపేటకు చెందిన విఎన్ఆర్ పౌండేషన్ శుక్రవారం సౌండ్ బాక్స్ మరియు వాల్ క్లాక్‌ను వితరణగా అందచేశారు. ఈ సందర్భంగా పౌండేషన్ చైర్మన్ వంగ మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులే ఎక్కవగా చదువుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలకు మౌళిక వసతుల కల్పనకు తమ వంతు పాత్ర పోషిస్తున్నామని తెలిపారు. పాఠశాల నుండి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత తాడూరి సంపత్‌ను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. పాఠశాల నుండి గత మూడు సంవత్సరాలుగా 15కు పైగా సైన్స్ ప్రాజెక్టు కింద రాష్ట్ర జాతీయ స్థాయిలకు వెళ్లినటువంటి విద్యార్థిని విద్యార్థులకు తమ వంతు ప్రోత్సాహకాలు అందచేయనున్నట్లు వెల్లడించారు. అదేవిధంగా పదవ తరగతి పరీక్షలలో 10జిపిఎ సాధించిన విద్యార్థులకు ఊహించని బహుమతిని అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చింతపల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు బోయన్నగారి నారాయణ, శనిగరపు నారాయణ, రాజు, కొమురయ్య, నారాయణ, అజ్మీర కవిత, విజయశ్రీ, దేవయ్య, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటి చైర్మన్ పల్లె స్నేహలతో పాటు పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తాటిచెట్టు పై నుండి గీతా కార్మికుడికి గాయాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ మండలం కాట్రపల్లి గ్రామానికి చెందిన తాడూరి కుమారస్వామి అనే గీత కార్మికుడు శుక్రవారం ఉదయం తాటిచెట్టు పై నుండి జారి పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే అతడిని హుజురాబాద్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. కాగా అతని పరిస్థితి విషమంగా ఉండడంతో వరంగల్ ఎంజిఎం కు తరలించారు.

## నేరాలు-దారుణాలు

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య

**-మర్తన్‌పేటలో ఘటన**

కోనరావుపేట,ప్రభాతవార్త:




కుటుంబపోషణ కోసం చేసిన అప్పులు తీర్చే మార్గంలో మనస్థాపానికి లోనై ఇంట్లో ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్న ఘటన కోనరావుపేట మండలం మర్తన్‌పేటలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కస్ప బాను (49)అనే వ్యక్తి ఇంట్లో తాడుతో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాను తన కులవృత్తైనా వడ్రంగి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించాడు. కాలక్రమేణ కుల వృత్తి పనులు అంతంతా మాత్రమే ఉండడంతో తెలిసిన వాళ్ల దగ్గర అప్పులు చేశాడు. అప్పులు ఇచ్చే వారి నుంచి వేధింపులు రావడం, వాటిని తీర్చే మార్గం కనిపించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి లోనై ఇంట్లోనే శుక్రవారం తెల్లవారు జామును ఉరేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. బానుకు భార్య బాలవ్వ,ఇద్దరు కొడుకులు వెంకటేష్,భూమేష్‌లు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు.

# శివంగాలపల్లిలో స్టార్టర్ల దొంగలు

**-13 స్టార్టర్లు,వైర్లు ఎత్తుకెళ్లిన దొంగలు**

కోనరావుపేట,ప్రభాతవార్త:



వ్యవసాయ బావుల వద్ద ఉన్న విద్యుత్ స్టార్టర్లు,వైర్లను దొంగలు ఎత్తుకెళ్లారు. శుక్రవారం తెల్లవారు జామున కోనరావుపేట మండలం శివంగాలపల్లి గ్రామ శివారులోని వ్యవసాయ బావుల వద్ద స్టార్టర్లను,వైర్లను ఎత్తుకెళ్లినట్లు రైతులు తెలిపారు. పంట పొలాలకు నీరం దించేందుకు వెళ్లగా,స్టార్టర్లు,వైర్లను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లడంతో రైతులు ఆందోళన చెందారు. గ్రామ శివారులోని అక్కపల్లి బుగ్గ సమీపాన పంట పొలాల వద్ద బావులను టార్గెట్‌గా చేసుకున్న దొంగలు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన లింగంపల్లి శ్రీనివాస్‌కు చెందిన రెండు స్టార్టర్లు,వైర్లు,కొమ్ము పర్శరాములు ఒక స్టార్టరు,వైరు,నరేష్‌కు చెందిన మూడు స్టార్టర్లు,వైరు,నేరెళ్ల సుధాకర్ రెండు స్టార్టర్లు,వైరు,దండ్రేకు సత్యంకు చెందిన స్టార్టరు,వైరు, నారాయణకు చెందిన స్టార్టరు,వైరు, నోముల గోపాల్‌రెడ్డికి చెందిన స్టార్టరు,వైరును గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్లారు. దీంతో బాధిత రైతులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**-ఒకరికి గాయాలు**

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం రూరల్ గ్రామం కల్లెడ వద్ద రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలు హైదర్‌పల్లికి చెందిన పోచయ్య సాగర్ ఇద్దరు బంధువుల ఇంటికి వెళ్లి వస్తుండగా తిరుగు ప్రయాణంలో జరిగిన ప్రమాదం జరిగింది.వీరు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం గేదెను ఢీకొట్టగా వాహనం అదుపుతప్పి పడిపోవడంతో పోచయ్య సంఘటన స్థలంలోనే మృతి చెందగా తీవ్రంగా గాయపడిన సాగర్‌ను చికిత్స కోసం జగిత్యాలలో ప్రైవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.ప్రస్తుతం సాగర్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు సమాచారం.

# విద్యుత్ అంతరాయంకు వినియోగదారులు సహకరించాలి

**- ఏఈ సురేష్**

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

జమ్మికుంట పట్టణంలో 33/11 కెవి మాచనపల్లి సబ్ స్టేషన్ నిర్వహాణ పనులకై శనివారం ఉదయం 12.30గంటల నుండి మద్యాహ్నం 2.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని శుక్రవారం పట్టణ ఏఈ సురేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం, మారుతినగర్, హౌసింగ్‌బోర్డు కాలనీ, దుర్గాకాలనీ, అంబేద్కర్ కాలనీ, పాత వ్యవసాయ మార్కెట్ ఏరియా, మసీద్ ఏరియా, మాచనపల్లి, మోత్కులగూడెం ప్రాంతాలలో విద్యుత్ అంతరాయం ఉంటుందని, మండలం, పట్టణంలోని వినియోగదారులు, మిల్లుల యజమానులు సహకరించాలని ఏఈ సురేష్ పేర్కొన్నారు.

# కోరుట్ల వార్త

## మహాలక్ష్మీ పథకం గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్ పత్రాల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మహాలక్ష్మీ పథకం ద్వారా వంటగ్యాస్ సిలేండర్ 5వందలకే పంపిణీ చేయాలనే లక్ష్యంతో మహాలక్ష్మీ పథకాన్ని అమలు చేస్తుందని, పథకంకు సబంధించిన ప్రొసిడింగ్ పత్రాలను 13వ వార్డు కౌన్సిలర్ తిరుమల వసంతగంగాధర్, 16వ వార్డు కౌన్సిలర్ బలిజ పద్మరాజరెడ్డిలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాలక్ష్మీ పథకం ముఖ్య ఉద్దేశ్యం మహిళా సాధికారిక దారిద్రియ రేఖన దిగువన ఉన్న వారిపై ఆర్థికభారం తగ్గించడం కోసం, వారికి కాలుష్య రహిత వంట వండుకోవడానికి ఈ పథకంలో ఎంపికైన కుటుంబాలకు వినియోగం ఆధారంగా ఎల్‌పీజీ సిలేండర్‌తో పరిమితం చేయబడానికి, లబ్దిదారులు సిలేండర్ అందిన తర్వాత సబ్సిడీ నగదు బ్యాంక్ ఖాతాల్లో నాలుగు రోజుల్లోనే జమ అవుతుందన్నారు. అమౌంట్ జమకాని లబ్దిదారులు ఉన్నట్లయితే ప్రొసిడింగ్ పత్రాల్లో ఉన్న ఫోన్ నెంబర్‌కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. సబ్సిడీని మంజూరీ చేయించిన సీయం రేవంత్‌రెడ్డికి, కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వార్డు ఇంచార్జీలు జగ్గల్ల రమేష్, జగదీశ్వర్,ఆర్పీలు వనిత, లావణ్య, పావని, నాయకులు శివప్రసాద్, ఆనంద్, సత్తయ్య, నరేష్, రాజేష్, ప్రకాశ్, కిజర్, గనిబాయ్, శివ, రవి, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ 2024 కార్యక్రమంపై విద్యార్థులకు అవగాహన

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

స్వచ్ఛ భారత్ మిషన్ అర్బన్ 2.0లో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని గురువారం ప్రారంభం కాగా పట్టణంలోని ఎస్సారెస్పీ గడి ప్రాథమిక పాఠశాలకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ బట్టు తిరుపతి మాట్లాడుతూ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వ తేది వరకు ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులచే స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించి, పాఠశాల విద్యార్థులు స్వచ్ఛందంగా పాఠశాల పరిసరాలను శుభ్రం చేశారు. పట్టణంలోని ప్రజలకు, విద్యార్థినీ, విద్యార్థులకు ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ పట్టణంను పరిశుభ్రంగా ఉంచడం కోసం కృషి చేస్తున్నామని అక్టోబర్ 2వ తేదిన స్వచ్ఛతపై కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంట్



ఇంజనీర్ గోనెల మహేష్, హేమంత్, గౌతమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, ఉపాధ్యాయులు సురేందర్, ఫాతిమా, ధనలక్ష్మీ, మున్సిపల్ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన పేదలకు రేషన్ కార్డులు

**- జువ్వాడి**

కోరుట్ల, ప్రభాతవార్త



ఎన్నికలకు ముందు ఇచ్చిన హామిలన్నింటినీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీయం రేవంత్‌రెడ్డి అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట నియోజకవర్గ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏళ్ల తరబడి రేషన్ కార్డులు ఇస్తామని చెప్పి బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట మేరకు అక్టోబర్ నెలలో రేషన్‌కార్డుల జారీకి సన్నాహాలు చేసిందన్నారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్నబియ్యం అందేలా చూస్తామన్నారు. అన్ని వర్గాల సంక్షేమం దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల మదిలో చిరకాలం నిలిచిపోతాయన్నారు. రానున్న కాలంలో కాంగ్రెస్ పార్టీ పూర్తి స్థాయిలో రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉంటుందన్నారు.

## రైతులతో సర్వసభ్య సమావేశం

కోరుట్ల రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని జోగిన్‌పల్లి గ్రామంలో పైడిమడుగు వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో గురువారం రైతులతో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా చైర్మెన్ జగన్‌మోహన్‌రావు మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘ అభివృద్ధికి నాబార్డు నుండి మరిన్ని నిధులు తెచ్చి రైతుల వ్యవసాయనికి కావలిసిన సౌకర్యలు కల్పిస్తామన్నారు. రైతుల సహకారంతో గతంలో గోదాం నిర్మించామన్నారు. ఈకార్యక్రమంలో డైరెక్టర్లు,సీఈఓ,మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, అయా గ్రామాల రైతులు,నాయకులు పాల్గొన్నారు.



## ముగిసిన విభాగ్ స్థాయి గణిత, విజ్ఞాన మేళా

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీసరస్వతీ శిశుమందిర్ పాఠశాలల విభాగ్ స్థాయి గణిత, విజ్ఞాన మేళా (సిద్దిపేట్, జగిత్యాల, కరీంనగర్, రాజన్న సిరిసిల్లా జిల్లాల) ముగింపు కార్యక్రమం స్థానిక వైద్యులు వేముల రవికిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి పాఠశాలల్లో చదువుతో పాటూ సంస్కారం నేర్పుతూ నేటి పోటీ ప్రపంచంలో టెక్నాలజీ పెరుగుతున్నందున వాటికి అనుకూలంగా ఇలాంటి సైన్స్, గణిత విజ్ఞాన మేళా నిర్వహించడం చాలా గొప్ప విషయమని, పిల్లల భవిష్యత్తులో మంచి లక్ష్యాలు ఏర్పరుచుకొని వాటికి అనుగుణంగా ముందుకు సాగాలని సూచించారు. మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ మాట్లాడుతూ శిశుమందిరం సదాచారం బోధిస్తూ పిల్లలకు మంచి విలువలు నేర్పిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతున్నారన్నారు. ఈ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కౌన్సిలర్ జిందం లక్ష్మీనారాయణ, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్‌రావు, మండల విద్యాధికారి గంగుల నరేశం, ప్రభుత్వ ఉపాధ్యాయులు బాజోజి శ్రీనివాస్, శిశుమందిర్ విభాగ్ సైక్షణిక్ ప్రముఖ్ కాటం రవీందర్, కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్, కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్, ప్రధానాచార్యులు గోపు వెంకటేష్, క మిటీ సభ్యులు అందె శివప్రసాద్, మనోజ్‌కుమార్, అమర్‌నాథ్, సందీప్, శంకర్, రాజగంగాధర్, రాజేశం, రమేష్, రాజగంగారాం, ఆచార్య బృందం, పలు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మరమ్మత్తుల దృష్ట్యా విద్యుత్ అంతరాయం

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :

జగిత్యాల మండలం పలు రూరల్ గ్రామాలలో శనివారం మ.3.30 గంటల నుండి సా.5 గంటల వరకు 33/కెవి కల్లెడ,పోరండ్ల సబ్‌స్టేషన్‌లలో మెయింటెనెన్స్,మరమ్మత్తులు ఉన్నందున అనంతారం గుట్‌రాజ్‌పల్లి తక్కళ్లపల్లి హబ్సిపూర్ సోమనపల్లి సంగంపల్లి పోరండ్ల బాలపల్లి,కన్నాపూర్ కండ్లపల్లి,గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.కావున వినియోగదారులు సహకరించగలరని బి.సుందర్ ఏఏఈ ఓపి పొలాస ఒక ప్రకటన తెలియజేశారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

కోరుట్ల, ప్రభాతవార్త



పట్టణంలోని పద్మశాలీ భవన్‌లో రేకుర్తి ఆస్పత్రి చైర్మెన్ కొండా వేణుమూర్తి, వైస్ చైర్మెన్ చిదుర సురేష్, 320జీ గవర్నర్ నడిపెల్లి వెంకటేశ్వర్‌రావు సౌజన్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల, కోరుట్ల, కోటి నవదుర్గా ఆధ్వర్యంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్ ప్రభాకర్ సుమారు వంద మందికి పరీక్షలు నిర్వహించడగా అందులో 45మంది ఆపరేషన్‌ల కోసం ఎంపికయ్యారన్నారు. ఆపరేషన్ నిమిత్తం రేకుర్తి కంటి ఆసత్రికి తరలించారు. ఈ శిబిరంలో క్లబ్ అధ్యక్షురాలు పోతని శ్రీలత, కార్యదర్శి పొలాస గీతారాణి, కోశాధికారి మంచాల రాజమణి, జోన్ చైర్మెన్ ఆడెపు కమల, ఆరీలు పోతని ప్రవీణ్, ఆడెపు మధు, మంచాల జగన్, పోల హిమబిందు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల్లో లోప పోషణ గర్భిణీలు, బాలింతల్లో రక్తహీతన నివారించాలి

కోరుట్ల, ప్రభాతవార్త



పిల్లల్లో లోప పోషణ గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారించాలని మెట్‌పల్లి ఐసీడీఎస్ సీడీపీఓ కె.మణేమ్మ అన్నారు. పట్టణంలోని సినారే కళాభవన్‌లో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల పిల్లలో లోపపోషణ, గర్భిణీలు, బాలింతల్లో రక్తహీనత నివారించి, పిల్లల్లో పోషణ స్థాయి పెంపుకోసం పనిచేస్తూ పిల్లల్లో లోప పోషణ నివారించేందుకు పరిపూర్ణ అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అలువాల భారతి, కాసుల హేమలత, కౌన్సిలర్ ఆడెపు కమలమధు, అంగన్‌వాడీలు, కిశోర బాలికలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ చెక్కుల అందజేత

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త

కోరుట్లనియోజకవర్గ ఎమె మ్మెల్యే కల్వకుంట్ల సంజయ్‌కుమార్ స్వయంగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబాకర్ చెక్కులను అందజేశారు. పట్టణానికి చెందిన 38మంది లబ్దిదారులకు రూ. 38లక్షల 4వేల విలువ గల చెక్కులను ఎమె మ్మెల్యే సంజయ్‌కుమార్ ఇంటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పోషకాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

### మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతిలక్ష్మణ్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



తల్లిబిడ్డలు,కిషోర బాలికలు పోషకాహారం తీసుకోవడం ద్వారానే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని,తద్వారా ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం అవుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అన్నారు.పోషణ మాసం సందర్బంగా పట్టణంలోని పురానిపేట బాలికల ఉన్నత పాఠశాలలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం కిషోర బాలికలకు పోషకాహారం,వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్త్రీ,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళలు,పిల్లల ఆరోగ్యంపై అవగాహన కల్పించి,తద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం కోసం నెల రోజుల పాటు పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.అంగన్వాడీ కేంద్రాలలో అందించే పోషక ఆహారాన్ని అర్హులైన ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.అంగన్వాడీ టీచర్లు ఇచ్చే ఆరోగ్య సలహాలను పాటించాలన్నారు.జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి మాట్లాడుతూ కిశోర బాలికలు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని సూచించారు.తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆకుకూరలు,చిరుదాన్యాలు,పండ్లు,పాలు,కోడిగుడ్లు రోజువారి ఆహారంలో ఉండే విధంగా చూసుకోవడం ద్వారా భవిష్యత్తులో రక్తహీనత,ఇతర అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ఉంటాయని తెలిపారు.అనంతరం కిషోర బాలికలతో మానవహారం నిర్మించగా మున్సిపల్ చైర్‌పర్సన్ జ్యోతి పోషకాహారంపై ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రదానోపాధ్యాయులు రాజయ్య,అంగన్వాడీ టీచర్లు దయావతి,యతీశ్వరి,నీలవేణి,రజిని,భాగ్యలక్ష్మి,శివప్రియ,ఎఎన్ఎం,శిరీష,కళావతి,ఆశా కార్యకర్త లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లి వాషికి కామర్స్‌లో డాక్టరేట్ పట్టా

ఎండపల్లి,ప్రభాతవార్త :




జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామానికి చెందిన బండ రాజేశం మల్లేశ్వరిల కుమారుడైన బండ నరేష్‌కు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ లభించింది.రోల్ ఆఫ్ రీజినల్ రూరల్ బ్యాంక్స్ ఇన్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ ఏస్టడీ స్పెషల్ రిఫరెన్స్ టు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ అను అంశంపైన డాక్టర్ కె.శ్రీనివాస్,కామర్స్ విభాగం,ఉస్మానియా విశ్వవిద్యాలయం పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పొందడం జరిగింది.చదువులో మేటి బండ నరేష్ శాతవాహన విశ్వవిద్యాలయంలో ఎం.కామ్ పూర్తిచేసి నెట్,సెట్ అర్హత సాధించాడు. అలాగే జవహర్‌లాల్ విశ్వవిద్యాలయం నుండి ఎంబిఎ పట్టాపొంది సెట్ అర్హత సాధించాడు.బిఎడ్ఎంఎడ్ పూర్తిచేసి సెట్ అర్హత సాధించాడు.ఇప్పుడు ప్రతిష్టాత్మక ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి అత్యున్నత డిగ్రీ అయినా డాక్టరేట్‌ను పొందాడు.శాతవాహన విశ్వవిద్యాలయంలో పిజి పూర్తి చేసిన బండ నరేష్ ఇప్పుడు అదే విశ్వవిద్యాలయంలో అధ్యాపకునిగా పనిచేస్తున్నారు.డాక్టరేట్ పొందిన బండ నరేష్‌ని కుటుంబ సభ్యులు,గ్రామస్తులు అభినందించారు.

## జూనియర్ లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలి

### తపస్ జిల్లా అధ్యక్షుడు దేవయ్య

గొల్లపల్లి,ప్రభాతవార్త :



రాష్ట్రంలో ఖాళీ ఉన్న జూనియర్ లెక్చరర్ పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ జిల్లా అధ్యక్షుడు బోనగిరి దేవయ్య కోరారు.శుక్రవారం గొల్లపల్లి మండలంలోని పలు పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులచే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యత్వ నమోదు చేయించిన అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న జూనియర్ లెక్చరర్లు మండల విద్యాధికారులు డిప్యూటీ ఈవో డైట్ లెక్చరర్ పోస్టులను ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చి భర్తీ చేయాలని పేర్కొన్నారు.రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇప్పటి వరకు ప్రభుత్వం ఐదు డిఎలను పెండింగ్‌లో ఉన్నాయని వెంటనే వాటిని మంజూరు చేయాలని అలాగే పేరివిజన్ కమిటీ రిపోర్ట్ తెప్పించి రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయులకు పేస్కేలు పెంచాలని డిమాండ్ చేశారు.317 జీవో ఉపాధ్యాయులకు వెంటనే తమ జిల్లాలకు పంపాలని ఉద్యోగ ఉపాధ్యాయులకు శాపంగా మారిన సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయుల పోస్టులను మంజూరు చేసి బిఈడి,డిఎడ్ చేసిన సెకండరీ గ్రేడ్ వారితో కామన్ సీనియారిటీతో భర్తీ చేయాలని,ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయున్ని నియమించాలని కెజిబివి పాఠశాలలో పనిచేసే వారికి పేస్కేల్ అమలు చేయాలని,ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాద్యులు జొన్నల పూర్ణచందర్,కందుకూరి గంగారెడ్డి,మండల అధ్యక్షులు మొగిలి రవికుమార్,ప్రధాన కార్యదర్శి బోయిని సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైన గోవిందారం పాఠశాల విద్యార్థులు

భీమారం,ప్రభాతవార్త :



భీమారం మండలం గోవిందారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జక్కుల సంతోష్,పొన్నం రిశ్వంత్,పిట్టల నవదీప్,చెల్ల నగేష్,అద్దానవేణి రజిత,చెల్ల శ్రీవాణి రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆష్ఫాక్ హుస్సేన్ తెలియజేశారు.ఈ విద్యార్థులు ఈ నెల 21 నుండి 23 వరకు సిరిసిల్ల జిల్లాలో జరుగనున్న రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీల్లో పాల్గొననున్నారని పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు ప్రశాంత్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామ సర్పంచ్ కరండ్ల మధుకర్,ఎంపిటిసి నెల్లుట్ల పూర్ణిమ ప్రభాకర్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కవిత శోభన్,గ్రామ ప్రజలు ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసిన మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన బొమ్మ మహేష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్.ఈ కారక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## ఐఎంఎ జగిత్యాల నగర శాఖ అధ్యక్షుడిగా డా.గూడూరి హేమంత్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఐఎంఎ జగిత్యాల నగర శాఖ అద్యక్షుడిగా డాక్టర్ గూడూరి హేమంత్‌తో పాటు కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని ఎన్నికల అధికారి డా.నాగరాజు శుక్రవారం ప్రకటించారు. ప్రధాన కార్యదర్శిగా డా.ఆకుతోట శ్రీనివాస్‌రెడ్డి,కోశాధికారిగా డాక్టర్ కోటగిరి సుధీర్‌కుమార్,మహిళా ప్రతినిధిగా వొడ్నాల రజిత ఎన్నికయ్యారని ఎన్నికల అధికారి తెలిపారు.

## పోస్టర్ పెయింటింగ్‌లో ప్రశంసాపత్రం పొందిన మన్నెగూడెంవిద్యార్థిని

భీమారం,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం కౌమారదశ, హెచ్ఐవి,ఎయిడ్స్ అవగామన కొరకు విద్యార్థులకు జిల్లాస్థాయిలో నిర్వహించిన పోస్టర్ పెయింటింగ్ కాంపిటీషన్‌లో భీమారం మండలంలోని మన్నెగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కైరంకొండ రోహిణి పాఠశాల గణిత ఉపాధ్యాయులు గుర్రాల హరికృష్ణ ఆధ్వర్యంలో పాల్గొని జిల్లా సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేశం నుండి ప్రశంసాపత్రాన్ని అందుకున్నది.రోహిణికి ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి,ఉపాధ్యాయులు,విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## డాక్టరేట్ పొందిన ఉపాధ్యాయుడిని అభినందించిన జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ముత్యంపేట గంగాధర్ కరీంనగర్ జిల్లా కథలు–భాషా పరిశీలన అనే అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా యూనివర్సిటీ నుండి డాక్టరేట్ పొందారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా పాలనాధికారి బి.సత్య ప్రసాద్ గంగాధర్‌ను అభినందించారు.ఈ కార్యక్రమంలో పిఆర్టీయుటిఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు బోయినిపల్లి ఆనంద్‌రావు,యాళ్ల అమర్నాథ్‌రెడ్డి,పెగడపల్లి మండల బాధ్యులు మునీంధర్,అశోక్ పాల్గొన్నారు.

## విద్యార్థులు విద్యలో రాణించాలి

కథలాపూర్, ప్రభాతవార్త

పదవ తరగతి విద్యార్థులు మంచిగా చదివి పరీక్షల్లో 10జీపీఏ సాధించి రాణించాలని, తల్లిదండ్రుల ఆశలను నేరవేర్చాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని ప్రముఖ వ్యాపారవేత్త రేగుంట రాజేంద్రప్రసాద్ అన్నారు. మండలంలోని సిరికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.10వేల విలువగల 14స్టడీ చైర్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లోకిని శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవికుమార్, చంద్రశేఖర్‌రావు, అశోక్, రామకృష్ణశాస్త్రి, అనిత, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



# నాలుగు వేల పెన్షన్ తక్షణమే అమలు చేయాలి

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త : శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ అనుబంధం ఏఐఎఫ్టీయు ప్రధాన కార్యదర్శి లతా ఆధ్వర్యంలో బీడీ కార్మికులను శ్రమజీవులను పేదలను రాష్ట్ర కేంద్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఆర్డీవో కార్యాలయంలో శుక్రవారం వినతి పత్రం అందించారు. ప్రధానకార్యదర్శి లతా మాట్లాడుతూ కార్మికులకు నాలుగు వేల రూపాయలు పింఛను ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని పిఎఫ్ కట్ ఆఫ్డేట్ తేదీ లేకుండా బీడీ కార్మికుల పింఛన్ మంజూరు చేయాలని పదవి విరమణ పొందిన కార్మికులకు 7000 వేల రూపాయలు పింఛన్ కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనిపేద బీడీ కార్మికులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇవ్వాలని లేదా స్థలం ఇవ్వాలని అలాగే మహిళలపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం కఠిన



చట్టాలతో అరికట్టాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.లత పలు గ్రామాల మహిళలు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త
ఇబ్రహీంపట్నం, మల్లాపూర్

## మెట్‌పల్లి కెమెరా క్లబ్ అధ్యక్షునిగా గంగారాజం

మెట్‌పల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :



మెటుపల్లి కెమెరా క్లబ్ ఎన్నికలను పట్టణంలో శుక్రవారం నిర్వహించగా అధ్యక్షునిగా రాజారపు గంగారాజం ఎన్నికయ్యారు. జగిత్యాల జిల్లా అధ్యక్షులు కస్తూరి శ్యామ్ సుందర్, ప్రధాన కార్యదర్శి గొడ్డండ్ల శ్రీనివాస్, కోశాధికారి అంగరి వంశీకృష్ణల ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోస్ట్‌లకు ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షులుగా రాజరపు గంగరాజం, ఉపాధ్యక్షులు గా అల్లే మనోజ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీ పేరంబుధురి శ్రీధర్, కోశాధికారిగా చిలివేరి మహేష్ గౌడ్‌లను సభ్యులు ఎన్నికలు నిర్వహించి ఓట్ల ద్వారా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా పోతు సంతోష్, ముదాం శ్రీనివాస్‌లు వ్యవహరించారు. అనంతరం గెలుపొందిన వారిని శాలువాతో సన్మానించి ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

## తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట పుర్వాపరాలపై సదస్సు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త

భారత కమ్యూనిస్టు పార్టీ జగిత్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట పుర్వాపరాలపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం దున్నే వాడికి భూమి అనే నినాదంతో తెలంగాణ ప్రజలు సంవత్సరం కాలం పాటూ కొనసాగించిన పోరాటమని బీజేపీ పార్టీ ప్రచారం చేస్తున్నట్లు ముస్లీం రాజు అయిన నిజాంకు హిందూ ప్రజలైన తెలంగాణ రైతన్న మధ్య జరిగిన పోరాటం కాదని ఉద్దేశ్యపూర్వకంగానే బీజేపీ తప్పుడు ప్రచారాలు చేస్తుందన్నారు. తెలంగాణ రైతాంగా సాయుధ పోరాట చ రిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరిచే వాస్తవాలను పిల్లలకు, పెద్దలకు తలిసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమం నిర్వహించాలని, లేని పక్షంలో బీజేపీ చేస్తున్న తప్పుడు విశ్వప్రచారంకు కాంగ్రెస్ మద్దతు ఉందని అనుకోవాల్సి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణి

ఇబ్రహీంపట్నం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :



ఇబ్రహీంపట్నం మండలంలోని గోధుర్, తిమ్మాపూర్, యామపూర్, ఫకీర్ కొండాపూర్, వేములకుర్తి, భర్తిపూర్, మూలరాంపూర్, ఏర్దండి, కేశాపూర్, కోజన్ కొత్తూర్, ఇబ్రహీంపట్నం, కోమటి కొండాపూర్, వర్షకొండ డబ్బా, ఎర్రాపూర్, అమ్మక్కపేట్ గ్రామాల్లో 62 మంది లబ్దిదారులకు అరవై రెండు లక్షల ఏడువేల ఒక వంద తొంబై రెండు రూపాయల విలువగల కళ్యాణలక్ష్మి చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ లబ్ధిదారుల గ్రామాలకు వెళ్లి పంపిణీ చేశారు. ఆయన వెంట ఇబ్రహీంపట్నం మండల అధ్యక్షులు ఎల్లాల దశరథ్ రెడ్డి, నేమూరి సత్యనారాయణ, జాజాల జగన్, నోముల లక్ష్మారెడ్డి, ఏలేటి చిన్నారెడ్డి, డబ్బా మాజీ సర్పంచ్ పుప్పాల నర్సయ్య, కంఠం రమేష్, ఎలుక అశోక్ గౌడ్, తోకల డేవిడ్, కోటి అరుణ్, సుంకరి రాజేష్, దుద్దుల మైపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పెరటి కోడి పిల్లల మదర్ యూనిట్ సందర్శన

కథలాపూర్, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పెరటి కోడి పిల్లల మదర్ యూనిట్‌ను డీఆర్‌డీఓ. ఎం.రఘువరణ సందర్శించారు. ఈ కేంద్రంలో 3వేల నాటు కోడిపిల్లలను పెంచుతుండగా, బ్యాంక్ లింకేజీ ద్వారా యూనిట్ కాస్ట్ రూ.3లక్షలతో వినాయక స్వయం సహాయక కేంద్ర సభ్యురాలైన కథలాపురం సంధ్యకు గ్రౌండింగ్ చేయడం జరిగినట్లు తెలిపారు. ఈ కేంద్రంలో 6వారాలు పెంచిన తర్వాత ఆట్టి కోడిపిల్లలను మండలంలో ఆసక్తి గల వారికి స్వయం సహాయక సంఘం సభ్యులు పెరటి కోళ్ల పెంపకం కింద ఒక్కొక్క సభ్యురాలికి 50కోళ్ల చొప్పున అందించడం జరుగుతుందని, తద్వారా మహిళలకు పౌష్టికాహారం (గుడ్లు, అదనపు ఆదాయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయం నరహరి, ఎంపీడీఓ శంకర్, ఎంపీఓ రాజశేఖర్, సీసీ రాజేందర్, లబ్దిదారు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## శిరిడీ సాయిబాబా మందిరంలో మొదలైన దేవీ వైభవ ప్రవచనాలు

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జిల్లా కేంద్రంలోని శిరిడీ సాయిబాబా మందిరంలో,ప్రముఖ పౌరాణిక వేద పండితులు బ్రహ్మశ్రీ సభాపతి తీగుళ్ల విషుశర్మచే దేవి వైభవం ప్రవచన కార్యక్రమం శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభమైంది.మేళా తాళాలతో గ్రంథ రాజాన్ని నిర్వాహకులు తలపై మోస్తూ హారతులతో ఎదురుకొని వేదిక వద్దకు తెచ్చారు.ఆలయ అధ్యక్షులు డా.సతీష్‌కుమార్,సౌజన్యంతో నిర్వహకులు మార లక్ష్మీనారాయణ,మార రాజేశం,మార కైలాసం అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి అనంతరం దేవి వైభవం పౌరాణిక పురాణం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో అర్చకులు వేనమ్మ,ప్రముఖ ఇంజనీర్ భారవి శర్మ,చేళ్లం స్వరూప,తవుటు రాంచంద్రం,తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టిక ఆహారమే ఆరోగ్యానికి రక్ష

మెట్‌పల్లి అర్బన్, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :



మెట్‌పల్లి అర్బన్ అంగన్వాడి సెంటర్ల ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పోషణ మాసంలో భాగంగా సెప్టెంబర్ ఒకటిటి నుంచి 30వ తారీఖు వరకు పోషక ఆహార మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ప్రభుత్వ కళాశాలలో జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రతిభ గారు మాట్లాడుతూ కిషోర బాలికలు రక్తహీనత పోషకాహారం గురించి వ్యక్తిగత గురించి అవగాహన కల్పించడం జరిగిందని పోషకాహారం అంటే సమతుల ఆహారం అన్ని రకాల ఆహారం తీసుకోవాలని అలాగే ఇంద్రధనస్సులో ఉన్న రంగులు ఉన్న ఆహార పదార్థాలు అన్నీ తీసుకోవాలని కిషోర బాధితులకు వివరించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ, మాధస్తూ పద్మ, నజీమా, సుమలత, వనజ, గంగలక్ష్మి, మంగ, రజిత మెట్పల్లి అర్బన్ అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## విజ్ఞన్న ఆధ్యాత్మిక సేవలు వెలకట్ట లేనివి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల ప్రముఖ ఆధ్యాత్మిక పండితులు స్వర్గీయ శ్రీమాన్ నంబి పార్థసారథి విజ్ఞన్న ఆధ్యాత్మిక సేవలు వెలకట్టలేనివి అని కళాశ్రీ అధినేత గుండేటి రాజు కొనియాడారు.శుక్రవారం రోజున స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విజ్ఞన్న ప్రథమ వర్ధంతి క్రతువులో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఐజెయు రాష్ట్ర కమిటీ సభ్యులు టివి సూర్యం,ఇట్టే చక్రదర,వంగపెల్లి వేణు మాధవరావు,సింహాచలం శ్రీనివాస్, గద్దం లక్ష్మణ్‌రావు,తిరుమల్‌రావు,లక్ష్మీనర్సింహారావు,మోటల సాయన్న పాల్గొన్నారు.

## టీయుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

టియుడబ్ల్యూజె జర్నలిస్టు సంఘంలో జగిత్యాలకు చెందిన డిజిటల్ మీడియా సభ్యుడిగా టివి సూర్యం,రాష్ట్రదాడుల కమిటీ సభ్యుడిగా ఆదిల్ నియామకమైన సందర్భంగా రిపోర్టర్ మోసిక్ ఆధ్వర్యంలో శుక్రవారం రహమాతపురలోని మోసిక్ స్వగృహంలో వారిని సన్మానించారు.వారితో పాటుగా పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయిన ఊటూరి నవీన్‌ను సన్మానించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు,పూర్వ జాతీయ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,తోటి పాత్రికేయులు ఎండి జహీర్,ఫజల్ బేగ్,నఫీసియా,మజీద్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ఖురేషి,మహమ్మద్ నజీమ్,సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



# కదిలిన చెత్త బండి

## -పది రోజులకు మోక్షం కలిగిన జీపీ ట్రాక్టర్

## -'వార్త' కథనానికి స్పందన

కోనరావుపేట,ప్రభాతవార్త:

పది రోజులుగా డీజిల్ లేక గ్రామ పంచాయతీ ట్రాక్టర్ మూలనపడింది. గ్రామంలో చెత్త చెదారం పేరుకుపోవడంతో 'అధికారుల అలసత్వం' అనే శీర్షిక వార్త దినపత్రికలో ప్రచురితం కావడంతో స్పందించిన జిల్లా కలెక్టర్ సందీప్‌కుమార్ ఝా ఆదేశాల మేరకు ఎంపీడీవో శ్రీనివాస్‌మూర్తి చర్యలు చేపట్టారు. డీజిల్ బకాయిలు పేరుకుపోవడంతో, డీజిల్ పాత బకాయిలు చెల్లించే వరకు బంక్ యజమాని ట్రాక్టర్‌కు డీజిల్ పోయకపోవడంతో మూలన పడింది. వెంటనే బకాయిలు చెల్లించడంతో పాటు పెండింగ్‌లో ఉన్న గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు చెల్లించాలని పంచాయతీ కార్యదర్శి గంగాధర్‌కు ఎంపీడీవో ఆదేశాలు జారీ చేశారు. వీటితో పాటు రెండు రోజుల్లో వీధి లైట్ల ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు ఎంపీడీవో పేర్కొన్నారు.

# తాగునీటి సమస్యకు పరిష్కారం

## - మాజీ ఎంపిటిసి బైరినేని రాము చొరవతో కొత్త మోటారు బిగింపు

## - కృతజ్ఞతలు తెలిపిన మహిళలు

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం చిన్న లింగాపూర్ గ్రామంలో బోరు మోటార్ పాడై నీళ్లకు ఇబ్బంది అవుతుందని గ్రామ మహిళలు తెలుపగా, మాజీ ఎంపిటిసి బైరినేని రాము, పంచాయతీ కార్యదర్శి నీరజ, స్పెషల్ ఆఫీసర్ అభిషేక్‌లు కొత్త మోటార్‌ను హుటాహుటిన తెప్పించి బోర్‌కు మోటార్ ఫిట్ చేసి తాగునీటి సమస్యను పరిష్కరించారు. తాగునీటి సమస్యను పరిష్కరించిన మాజీ ఎంపిటిసి రాము, అధికారులకు గ్రామ మహిళలు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# ఉపాధ్యాయ నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.

తంగళ్ళపల్లి మండలంలోని మండెపల్లి గ్రామంలో గల ఆదర్శ పాఠశాల, కళాశాలలో అవర్లీ బేస్డ్ ప్రాతిపదికన పని చేసేందుకు ఉపాధ్యాయ నియామకానికి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని ప్రిన్సిపల్ విఠల్ ఒక ప్రకటనలో తెలిపారు. పిజిటి మాథ్స్ కోసం పిజి బిఎడ్ అర్హతలు గల అభ్యర్థి నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు, టిజిటి సోషల్ కోసం బిఎ బిఈడి అర్హతలు గల అభ్యర్థి నుంచి దరఖాస్తులు కోరడం జరుగుతుందని, అర్హత గల వారు సోమవారం నాలుగున్నర గంటల లోపు అప్లై చేసుకోవాలని సూచించారు.

# పెద్దమ్మగడ్డ దళితుల సమాదులను పరిరక్షించాలి

ప్రభాతవార్త– సుబేదారి:

పెద్దమ్మగడ్డ దళితుల సమాదులను పరిరక్షించాలని ములుగు రోడ్డు పెద్దమ్మగడ్డ ఎక్స్ రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న దళితులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ దళితుల సమాదులను కూల్చుతుంటే చోద్యం చూస్తూ కొందరు మద్దతుగా నిలవడం చాలా దుర్మార్గమైన చర్య, ఎన్నో ఏళ్ళుగా వారు తమ భూముల పత్రాలు ఉన్న నిరక్షరాస్యత వలన మ్యూటేషన్ గాని, పట్ట చేసుకోవడం గాని చేయలేదు. ఇదే అదునుగా చేసుకొని కొందరు వ్యక్తులు రిజిస్ట్రేషన్ చేసుకొని అన్యాయంగా కూలగొట్టారు. ఈ మేరకు వారి ధర్నాకు మద్దతు తెలిపి దోషులకు చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని హామీ ఇచ్చారు. నగరంలో లాండ్ ఆర్డర్ లేకుండా సమస్య నిర్మూలన చేసేలా సీపీకి, రాష్ట్ర ముఖ్యమంత్రికి విషయం తెలియజేస్తానని అన్నారు.

# పాముకాటుకు గురైన బిసి సంక్షేమ హాస్టల్ విద్యార్థి

## - పరామర్శించిన అదనపు కలెక్టర్

## - విద్యార్థికి మెరుగైన వైద్య సేవలందించాలని ఆదేశాలు

ఎల్లారెడ్డిపేట, ప్రభాతవార్త.



ఇల్లంతకుంట మండలం గాలిపల్లి గ్రామంలోని బిసి సంక్షేమ హాస్టల్‌లో 6వ తరగతి చదువుతున్న రామావత్ రోహిత్ అనే 12 సంవత్సరాల విద్యార్థి కుడి చేతిపై నాగుపాము కాటు వేసింది. రోహిత్‌కు నాగుపాము కాటు వేయడం, అస్వస్థతకు కావడంతో గమనించిన హాస్టల్ సిబ్బంది వెంటనే ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి, ప్రథమక చికిత్స అందించారు. అనంతరం విద్యార్థిని సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి పాము కాటు చికిత్సను అందించారు. బాలుని కుటుంబ సభ్యులు మెరుగైన చికిత్స కోసం ఎల్లారెడ్డిపేట మండలంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువచ్చి వైద్యం అందిస్తున్నారు. కాగా పాము కాటుకు గురైన విద్యార్థిని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ ఎల్లారెడ్డిపేటలోని ప్రైవేట్ ఆసుపత్రిలో పరామర్శించారు. బాలుని ప్రస్తుత పరిస్థితి గురించి ఆరా తీశారు. ప్రమాదం నుంచి బాలుడు కోలుకుంటున్నాడని, బాలునికి మెరుగైన వైద్య సేవలు అందించాలని కలెక్టర్ వైద్యులకు సూచించారు. అదనపు కలెక్టర్ వెంట బిసి వెల్ఫేర్ అధికారి మనోహర్ రావు, ఎల్లారెడ్డిపేట తహశీల్దార్ రామచంద్రం, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# మానసిక వికలాంగులకు తోడ్పాటునందించాలి

## - మధ్యప్రదేశ్ ప్రిన్సిపాల్ సెక్రటరీ పి.నరహరి

తిమ్మాపూర్,ప్రభాత వార్త:



సమాజంలో ఉన్నటువంటి మానసిక వికలాంగులకు మనవంతుగా తోడ్పాటునందిస్తూ ఇతరులకు స్ఫూర్తి నివ్వాలని మధ్యప్రదేశ్ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ డిపార్టుమెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరీ కమిషనర్ పరికిపండ్ల నరహరి సూచించారు. మండలంలోని మహాత్మానగర్‌లో గల స్వాతంత్ర్య సమరయోధుల ట్రస్టు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మానసిక వికలాంగుల పాఠశాలను శుక్రవారం నరహరి సందర్శించారు. పాఠశాల విద్యార్థులు పూల బోకే తో స్వాగతం పలికారు. వాగేశ్వరీ కళాశాల కరస్పాండెంట్ శ్రీనివాస్ రెడ్డి సహకారంతో పాఠశాలకు కావలిసిన సామాగ్రి కోసం అవసరమైన 30 వేల చెక్‌ను పాఠశాల ప్రిన్సపాల్ సతీష్‌కు అందించారు. నరహరి పెద్దపల్లి నుండి హైదరాబాద్ కు వెళ్తున్న క్రమంలో పాఠశాలను సందర్శించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో నరహరి మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాతో పాటుగా వేరే జిల్లాలో కూడా ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిజమైన సహాయార్థులకు సేవలు అందించాలనే లక్ష్యంలో ముందుకొస్తున్న ఫౌండేషన్‌కు సహాయసహకారాలు అందిస్తున్న వారికి ప్రత్యేక అబినందనలు తెలిపారు. ట్రస్టు నిర్వహకులకు దన్యవాదములు తెలిపారు. ఎమైన అవసరం ఉంటే ఫౌండేషన్ ద్వారా సహకరించడానికి సిద్దంగా ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ సీఈఓ తీట్లరమేష్, మిట్టపల్లి రాజేందర్, యువ న్యాయవాది సుగుర్తి జగదీశ్వరావారి, బొంతల కల్యాణ్ చంద్ర, తిరుపతి రెడ్డి, నాగరాజు, వినోద్ రెడ్డి, తాజొద్దిన్, పరికిపండ్ల రామ్, నాగరాజు, సుమంత్ పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# క్షేమంగా స్వదేశానికి ఇమ్రాన్

## - అపన్న హస్తం అందించిన అది

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



సిరిసిల్ల పట్టణానికి చెందిన ఇమ్రాన్ రెండు నెలల క్రితం సూపర్ మార్కెట్‌లో పనిపై సౌది అరేబియా దేశం వెళ్లి అనారోగ్యంతో బాధపడుతు ఆసుపత్రిలో ఫైల్స్ ఆపరేషన్ చేసుకున్న అరోగ్యం కుదుట పడకపోవడంతో తన బాదలను సోషల్ మీడియాలో వైరల్ కాగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ దృష్టికి చేరుకోగా వెంటనే స్పందించారు. తెలంగాణ ప్రభుత్వం తరుపున ఇండియాన్ ఎంబసీ సౌది అరేబియా దేశానికి లేఖ రాసి అధికారులతో మాట్లడి స్వదేశానికి రావడానికి సంబందించిన చర్యలు తీసుకున్నారు. ఈ నెల 7న ఎన్నారై బైరా దేవ్ యాదవ్ ఇమ్రాన్ దగ్గరికి వెళ్లి కలిసి సమస్యలను తెలుసుకోని వివరించారు. ప్రభుత్వ విప్ స్వదేశానికి రావడానికి పూర్తి సహాయ హకారాలు ఉంటాయిని హామి ఇవ్వడంతో ఇమ్రాన్ సంతోషించాడు. ఇచ్చిన హామి ప్రకారం అన్ని ఏర్పాట్లు చేసి 18న సౌది అరేబియా నుండి హైదరాబాద్‌కు సురక్షితంగా చేరుకున్నాడు. ఇబ్బందులో ఉన్న ఇమ్రాన్ వీడియో చూసి తక్షణమే స్పందించి, బైరా దేవ్ యాదవ్ ఆశ్రయం కల్పించి సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నాడు. వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్ ఇమ్రాన్ ప్రత్యేక ధన్యవాదలు తెలిపారు. అది శ్రీనివాస్ స్పందించి తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# ప్రభుత్వం లేబర్ కార్డులు ప్రైవేట్ పరం చెయొద్దు

## -కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రాములు

కోనరావుపేట,ప్రభాతవార్త:



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కార్డులను ప్రైవేట్ పరం చేసి, కార్మికులను మోసం చేసే కుట్రలు జరుగుతున్నాయని, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు ఆరోపించారు. శుక్రవారం కోనరావుపేట మండలం కేంద్రంలో ఆయన మాట్లాడుతూ 1996లో లేబర్ కార్డుల జీవో అమలైందని, కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే రూ.6 లక్షల 20 వేలు, సహజ మృతికి రూ.1లక్ష 20 వేలు, మ్యారేజ్ డెలివరికి రూ.35 వేలు లాంటి బెనిఫిట్స్ పొందేలా లేబర్ కార్డులు రూపొందించడం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వం లేబర్ కార్డులను ప్రైవేట్ పరం చేసి, కార్మికులకు ద్రోహం చేయాలనే ఆలోచనలో ఉన్నాయన్నారు. పెయింటింగ్ కార్మికుల బెనిఫిట్స్ ఫైల్స్ వెంటనే క్లియర్ చేయాలని, నూతన కార్డుల కోసం ఆన్లైన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరారు. లేబర్ కార్డులకు ప్రైవేట్ పరం చేసే ఆలోచనను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు విరమించుకోవాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు బొల్లె బాబు, శ్రీనివాస్, రాజన్న, శంకర్, శ్రీనివాస్, దేవయ్య తదితరులు ఉన్నారు.

# బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తామన్న హామీ ఏమైంది..?

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్**

**మానకొండూర్, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఆరు మాసాలలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచుతామని కామరెడ్డిలో బీసీ గర్జన సభలో బీసీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఏమైందని..? బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్ ప్రశ్నించారు. శుక్రవారం తిమ్మాపూర్ గ్రామ గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రంగు సంపత్‌గౌడ్‌కు దేవాలయం సమీపంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల మద్దతుతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందన్న విషయాన్ని మర్చిపోవద్దన్నారు. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ బీసీల సంక్షేమం కోసం, హక్కులకోసం గత కొన్నేల్లుగా నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. బీసీలంగా పార్టీలకతీతంగా తమ హక్కుల కోసం ఉద్యమానికి సిద్ధం కావాలని సంపత్‌గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల హక్కుల కోసం తమవంతుగా నిరంతరం పోరాటం చేస్తున్నామని, కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుంటే తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్ పెంచాలని డిమాండ్‌తో సెప్టెంబర్ 25న హైదరాబాద్‌లో నిర్వహించే కులగణన మార్చ్ మహార్యాలీలో బీసీలు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలని సంపత్‌గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు గోపగాని తిరుపతిగౌడ్, ఉపాధ్యక్షుడు తాళ్లపల్లి పరశురామ్‌గౌడ్, మాచర్ల ఎల్లయ్యగౌడ్, గొట్టిపర్తి రవి, గోపగాని రాజుగౌడ్, గొట్టిపర్తి రాజేందర్‌గౌడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం

**రాష్ట్ర కార్యదర్శిని సన్మానించిన ఐఎఎస్ అధికారి**



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శిగా ఇటీవల నియమితులన బత్తుల శంకర్‌ను మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ, సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరి శుక్రవారం తన స్వగృహం బసంతనగర్‌లో పూలబొకే అందించి, శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహేబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని, అందుకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ప్రజల్లో చైతన్యం తీసుకు వస్తున్న ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకుల సేవలను అభినందించారు. కార్యక్రమంలో సింగరేణి ఆసుపత్రి ఎసిఎంఓ డాక్టర్ కిరణ్ రాజ్‌కుమార్, పరికిపండ్ల రాము, అంబేద్కర్ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మామిడిపల్లి బాపయ్య, జాతీయ కార్యదర్శి కొంకటి లక్ష్మణ్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, ఆలయ ఫౌండేషన్ సిఈఓ తీట్ల రమేష్, డిప్యూటీ సిఈవో మిట్టపల్లి రాజేందర్, సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి దినేష్ తదితరులున్నారు. అనంతరం సీనియర్ ఐఎఎస్ అధికారి పరికిపండ్ల నరహరిని ఘనంగా సన్మానించారు.

# గోవులను రక్షించిన చిగురుమామిడి పోలీసులు

**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలం కొండాపూర్ గ్రామ శివారులో శుక్రవారం రోజున మధ్యాహ్నం సమయంలో చిగురుమామిడి పోలీసులు వాహనాల తనిఖీ చేస్తుండగా హుస్నాబాద్ నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఒక క్లోజ్ కంటైనర్ టీజీ 07 యూ 2943 నెంబర్ గల బొలేరో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో అయిదు ఎద్దులు, మూడు ఆవులు, రెండు దూడలు ఉండటం చూసిన పోలీసులు పూర్తి వివరాల కోసం విచారణ చేయగా వాహన డ్రైవర్ అయిన సాధిక్ ఖురేషి అను వ్యక్తి ఇట్టి పశువులను హుస్నాబాద్ అంగడిలో కొనుగోలు చేసి హైదరాబాద్‌కు తీసుకు వెళ్లి అమ్ముకుంటానని తెలిపాడని పోలీసులు అన్నారు. అక్రమంగా గోవులను తరలిస్తున్న వాహన డ్రైవర్ అయిన సాధిక్ ఖురేషి, వాహన ఓనర్ అయిన సాజిద్‌లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బండి రాజేష్ తెలిపారు. వాహనంలో ఉన్న పశువులను కొండాపూర్ గ్రామ శివారులో గల గోశాల వద్దకు తరలించినట్లు ఎస్సై తెలిపారు. గతంలో కూడా ఇలాంటి వాహనంలో అక్రమంగా తరలిస్తున్న పశువులను కాపాడిన ఘనత చిగురుమామిడి పోలీసులది.



# నాటు బాంబుల కలకలం

**- నాటుబాంబు తిని గేదెకు తీవ్ర గాయాలు - ధర్మారంలో ఘటన**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** కొంతకాలంగా వన్యప్రాణులను వధించేందుకు వేటగాళ్లు కొంత పంథను పాటిస్తున్నారు. అటవీ ప్రాంతంలో నాటు బాంబులు తయారు చేసి, ఏదైనా పదార్థంలో దానిని పెట్టి వదిలివేయడంతో,అటవీ జంతువు తినడంతో అక్కడే మృతి చెందుతుంది. దీంతో దానిని చంపి మాంసం కుప్పలుగా వేసి, ఇతర ప్రాంతాలకు విక్రయించి, సొమ్ము చేసుకుంటున్నారు. అధికంగా అటవీ ప్రాంతం ఎక్కువగా ఉన్న గ్రామాల్లో ఈ సంఘటనలు సాధారణమైంది. కొద్ది రోజుల క్రితం మరిమడ్ల గ్రామశివారులో నాటుబాంబు తిని గేదే మృతి చెందిన ఘటన మరిచిపోకముందే మండలంలోని ధర్మారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన ముడికే మల్లయ్యకు చెందిన గేదే ఎప్పటిలాగే గ్రామశివారులోని వెంకటేశ్వర టెంపుల్ సమీపంలోని గడ్డిమేస్తుండగా, అక్కడ పడి ఉన్న నాటుబాంబును తినడంతో ఒక్కసారి పేలి,గేదే మూతి భాగంకు తీవ్ర గాయమైంది. గమనించిన రైతు సిరిసిల్లకు పశువైద్యుని వద్దకు తీసుకవెళ్లి వైద్య సేవలందించారు. కానీ గత కొంత కాలంగా వేటగాళ్లు ఈ ప్రాంతంలో వన్యప్రాణులను వధించడం పరిపాటిగా మారింది. వారం రోజుల క్రితం పంట పొలాల వద్ద కరెంట్ షాక్‌పెట్టి అడవి పందితో పాటు దుప్పి,మనుపోతులను చంపినట్లు సమాచారం.దీంతో నాటు బాంబు తిని గేదే తీవ్రగాయాలు కావడంతో పోలీసులు ఈ ఘటనను తీవ్రంగా పరిగణించారు. కొద్ది రోజుల క్రితం గ్రామంలో కొందరిని నాటు తుపాకులు,నాటు బాంబుల గురించి,విచారించినట్లు తెలిసింది. నాటు బాంబుల తయారీ చేసింది ఎవరని, భవిష్యత్తులో వన్యప్రాణుల వేటాడకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ సంక్షేమం ఏర్పాటు అభినందనీయం

**భీమారం,ప్రభాతవార్త :** శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ప్రెస్‌మీట్‌లో కాంగ్రెస్‌పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గల్ఫ్‌కార్మికుల సంక్షేమం కోసం సిఎం రేవంత్‌రెడ్డి,పిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్,రవాణా బిసి సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌లతో పాటు ఉత్తర తెలంగాణ ఎమ్మెల్యేలు ఎంపిలు ఎమ్మెల్సీలకు గల్ఫ్ కార్మికుల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎన్నారై సెల్ చైర్మన్ బియం వినోద్‌కుమార్,సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాసరావు,మంద భీంరెడ్డి,సింగిరెడ్డి నరేష్‌రెడ్డి,స్వదేశీ పరికిపండ్ల తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం జీవో ఎంఎస్ నెంబర్ 205 ద్వారా గల్ఫ్‌లో మృతి చెందిన కార్మికుల కుటుంబానికి 5 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా,అడ్వైజరీ కమిటీ ఏర్పాటు,ప్రజాభవన్‌లో జరిగే ప్రజావాణి కార్యక్రమంలో గల్ఫ్ బాధితుల సంక్షేమం కోసం ప్రత్యేక ప్రవాసి ప్రజావాణి ఏర్పాటు,గురుకుల పాఠశాలలో గల్ఫ్ కార్మికుల కుటుంబాల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో తోట ధర్మేంధర్,చాంద్‌పాషా,కళ్యాణి,చొప్పల రాజేశ్వర్‌రెడ్డి,బొజ్జ అమరేందర్,తదితరులు పాల్గొన్నారు.




# దళితుల అభ్యున్నతికి.. రాష్ట్ర ప్రభుత్వ కట్టుబడి ఉంది

**దళితబంధు రెండోవ విడుత నిధుల మంజూరుకి కృషి చేస్తా.. ఒడితల ప్రణవ్**

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** రాష్ట్రంలో దళితుల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని దళితుల సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం మరెన్నీ సంక్షేమ పథకాలను రూపొందిస్తున్నదని ప్రతిపక్ష పార్టీల మాయలో పడి దళితులు ఎవరు కూడా అపోహాలు పెట్టుకోవద్దని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంటలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్రంలోనే పైలెట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్ నియోజకవర్గాన్ని ఎంపిక చేసి, దళితబంధు కార్యక్రమంలో వేలాది మందికి రెండోవ విడుత నిధులు ఇప్పటి వరకు నిధులు మంజూరు చేయలేదని, రెండు సంవత్సరాలుగా అనాడు ఎమ్మెల్సీ గా ఉన్న కౌశిక్‌రెడ్డి, తమకు దళితబంధు రెండోవ విడుత నిధులు ఇప్పించలేదని, దళితబంధు బాధితుల పక్షాన రాష్ట్ర టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ రాష్ట్ర ఇంచార్జి అట్రాసిటి రాష్ట్ర కన్వీనర్ తిప్పారపు సంపత్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకరి రమేష్, పుల్లూరి సదానందంలు జమ్మికుంటకు వచ్చిన ఒడితల ప్రణవ్‌కు రెండోవ విడుత నిధుల మంజూరు కోసం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో దళితబంధు పేరుతో ఆశ చూపెట్టి.. అకౌంట్లలో డబ్బులు వేసినట్లు వేసి, వాటిని ఉపయోగించుకోకుండా ఫ్రీజింగ్ చేసారని ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలోని దళితబంధు మంజూరైన నిరుద్యోగ యువతి, యువకులకు రెండోవ విడుత నిధులు వచ్చే విధంగా కరీంనగర్ జిల్లా సంబంధిత మంత్రులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల్ల రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యకు శాశ్వత పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని ప్రణవ్ దళిత బంధు బాధితులకు హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో రాజకీయ లబ్ధికోసం ప్రతిపక్ష రాజకీయ పార్టీలు దళితబంధును సాకుగా తీసుకుని, రాజకీయాలు చేస్తున్నారని, వారి రాజకీయాలకు స్టాప్ పెడుతామని ప్రణవ్ తెలిపారు. నియోజకవర్గంలో దళితబంధు యూనిట్లతో లబ్దిదారులు ఆర్థికంగా బలోపేతం అయ్యే విధంగా చేయుత నిస్తామని ఒడితల ప్రణవ్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ వెంట కాంగ్రెస్ నేత మాధవరావు, పొనగంటి రామూర్తి, ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, రాష్ట్ర కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ సీనియర్ నేతలు రాజ్‌కుమార్, గూడెపు సారంగపాణి, దొడ్డె సదానందం, రమస్వామి, సతీష్, ఓంకార్, భిక్షపతి, శంకర్‌లతో పాటు పలువురు దళిత సంఘాల నేతలు, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఆధ్వర్యంలో పార్కులో శ్రమదానం

**మెట్‌పల్లి, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు స్వచ్ఛతహీ సేవ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో కుప్‌సింగ్ కుంట పార్కులో మున్సిపల్ ఆధ్వర్యంలో శుక్రవారం వాలంటరీ శ్రమదానం చేయటం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ మాట్లాడుతూ... కుప్ సింగ్ కుంట పార్కులో వాలంటరీ శ్రమదానం చేస్తూ గడ్డి కటింగ్ చేయించడం, మొక్కలకు నీరు పట్టడం పార్క్ అంతా క్లీన్ చేసి సర్వ సుందరంగా తీర్చి దిద్దుతామని తెలిపారు. పట్టణ ప్రజలందరు పార్కును వినియోగించుకోవాలని తెలిపారు. పట్టణ ప్రజలందరు పార్కును వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, నిజాం, అశోక్, నరేష్, నర్సయ్య పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్.వి.జెసిలో స్వచ్ఛతహి సేవా కార్యక్రమం




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** కరీంనగర్ శ్రీ వెంకటేశ్వర జూనియర్ బాలికల కళాశాలలో శుక్రవారం మున్సిపల్ కార్పొరేషన్ వారు స్వచ్ఛతాహి సేవా 2024 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కార్పొరేటర్ అశోక్ రావు, అసిస్టెంట్ కమీషనర్ వేణు మాధవ్, పర్యావరణ ఇంజనీర్ స్వామిలు ప్రారంభించారు. ప్రోగ్రామ్ నిర్వహించిన మున్సిపల్ కార్పొరేషన్ వారిని కళాశాల యాజమాన్యం అభినందించారు. 17 సెప్టెంబర్ నుండి అక్టోబర్ 2వ తేదీ వరకు జరగనున్న ఈ స్వచ్ఛతా కార్యక్రమంతో పాల్గొని పరిశుభ్రతను పాటించడంలో పరిసరాలను శుభ్రంగా ఉంచడంలో తోడ్పడతామని విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సమాజంలో ఎటువంటి వ్యాధులు వ్యాపించకుండా తోడ్పడతాయన్నారు. ఇంటి చుట్టు పరిసరాలని శుభ్రంగా ఉంచుకోవాలని కళాశాల యాజమాన్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ మహిపాల్‌రెడ్డి, డైరెక్టర్లు వరప్రసాద్, రాంరెడ్డి, సింహాచలం హరిక్రిష్ణ, వంగళ సంతోష్ రెడ్డిలు పాల్గొన్నారు.

# రైతుల కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ లక్ష్యం





**- రైతన్నలను ఏకం చేసే సహకార సంఘాలను అభివృద్ధి చేస్తాం**

**- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు**

**పెద్దపల్లి జిల్లాబ్యూరో,ప్రభాతవార్త** రైతుల కళ్లల్లో ఆనందం నింపడమే కాంగ్రెస్ లక్ష్యమని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. ఎలిగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారు ఘన స్వాగతం పలికారు. అనంతరం మాట్లాడుతూ రైతన్నలను ఏకం చేస్తూ రైతులందరినీ ఒకే వేదికపై తీసుకు వచ్చే సహకార సంఘాలను అభివృద్ధి చేస్తామని అన్నారు. రైతులు పంట కొనుగోలు విషయంలో ప్రభుత్వానికి, రైతులకు సహకార సంఘాలు వారధిగా పని చేస్తున్నాయని, రైతు రుణ మాఫీ విషయంలో కూడా సమకార సంఘాలు ఎంతో తోడ్పడుతున్నాయని అన్నారు. రైతు సోదరులకు రూ.2లక్షల రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ సర్కారుదేనని అన్నారు. రైతు రుణ మాఫీ విషయంలో ప్రతిపక్షాలు చేస్తున్న మాటలు బోనస్ మాటలని విమర్శించారు. గత పాలకుల హయాంలో రైతుల పంటల విషయంలో తరుగు పేరిట రైతులను నట్టేట ముంచారని విమర్శించారు. రైతును రాజుగా చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. ఈ వర్షాకాలపు సన్న రకం వడ్లకు రూ.500 బోనస్ చెల్లిస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 28 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ.28,03,248 విలువజేసే కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెలే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలో సింగల్ విండో చైర్మన్ విజయ భాస్కర్, మాజీ చైర్మన్‌సుధాకర్ రెడ్డి, తహశీల్దార్ బషీర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సామ రాజేశ్వర రెడ్డి, సహకార సంఘం సభ్యులు రైతులు, అధికారులు, నాయకులు తదితరులున్నారు.

# పెండింగ్ ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలి

**- దళితులకు ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలి**

**- ఎస్సీ ఇండస్ట్రీస్ సబ్సిడీ నిధులు విడుదల చేసి అంబేద్కర్ అభయహస్తం ప్రారంభించాలి**

**- డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదరేృి మారుపాక అనిల్‌కుమార్**



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ రుణాలు మంజూరు చేయాలని దళిత హక్కుల పోరాట సమితి (డిహెచ్‌పిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదరేృి మారుపాక అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. డిహెచ్‌పిఎస్ జిల్లా సమితి సమావేశం బొద్దుల రమేష్ అధ్యక్షతన స్థానిక సిరి పంక్షన్ హాల్‌లో శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథులుగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ హాజరై మాట్లాడారు. దేశ వ్యాప్తంగా ఎస్సీ సబ్ ప్లాన్ చట్టం అమలుతోపాటు రాష్ట్ర అసెంబ్లీలో జనాభా ఆధారంగా బడ్జెట్‌ను కేటాయింపు చేయాలని, ప్రైవేట్ రంగాల్లో దళితులకు రిజర్వేషన్ అమలు చేసి, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎస్సీ ఇండస్ట్రీ సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ లబ్ధిదారులకు సబ్సిడీ నిధులను విడుదల చేయాలని, నూతనంగా ఎస్సీ కార్పొరేషన్‌లో దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మతోన్మాద శక్తులను అరికట్టాల్సిన బాధ్యత ప్రతి డిహెచ్పిఎస్ కార్యకర్తపై ఉందని, రాష్ట్రంలో, జిల్లాలో దళిత హక్కుల పోరాట సమితిని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు కందుకూరి రాజారత్నం, మద్దెల దినేష్, అసాల రమ, ఎర్రల రాజయ్య, శనిగరపు తిరుమల, ఆరెపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, రమేష్, బండారి సదానందం, గంగారపు ప్రసాద్, శ్రీనివాస్ తదితరులున్నారు. అనంతరం డిహెచ్‌పిఎస్ జిల్లా కన్వినింగ్ కమిటీని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా మద్దెల దినేష్, కో కన్వీనర్‌గా బండారి సదానందం, సభ్యులుగా ఎర్రల రాజయ్య, ఆరెపల్లి మానస్ కుమార్, చంద్రగిరి ఉదయ్, రమేష్ తదితరులను ఎన్నుకున్నారు.


# డిజిటల్ రేషన్ కార్డుల జారీకి సర్కార్ కసరత్తు

**మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**మానకొండూర్, ప్రభాతవార్త :** తెలంగాణ వ్యాప్తంగా అర్హులైన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డిజిటల్ రేషన్ కార్డులను అందించనున్నదని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఒకప్రకటనలో తెలిపారు. ఎంతోకాలంగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కొత్త రేషన్‌కార్డుల పంపిణీకి మార్గ సుగమమైందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ దిశగా కసరత్తు ప్రారంభించిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అక్టోబర్ 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులకోసం దరఖాస్తులు స్వీకరణ ప్రభుత్వం చేపట్టనుందని, రేషన్‌కార్డులేని వారు దరఖాస్తు చేసుకుంటే అక్టోబర్ మాసాంతంలోగా అర్హుల జాబితాను ప్రకటించి లబ్ధిదారులకు అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. గ్రామీణ ప్రాంతాల వారికి ఒక లక్షా 50వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2లక్షల వార్షిక ఆదాయం కలిగిన కుటుంబాలకు రేషన్‌కార్డులు పొందేందుకు అర్హులని, అలాగే వార్షికాదాయం పరిమితితో పాటు ఏడున్నర ఎకరాల మెట్ట, మూడున్నర ఎకరాల తడిభూమి ఉన్నవారు కూడా రేషన్‌కార్డులకు అర్హులేనన్నారు. ఎస్సీ సక్సేనా కమిటీ సిఫారుసులకు అనుగుణంగా రేషన్‌కార్డులు పంపిణీ కార్యక్రమం చేపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్‌కార్డుల పంపిణీతో అర్హులైన పేద కుటుంబాలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.

## కరీంనగర్ వార్త



# అల్ఫోర్స్ నరేందర్ రెడ్డికి యూనివర్సల్ ఐకాన్ అచీవర్ అవార్డ్




**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త :** విద్యార్థులకు నాణ్యతమైన విద్యనందించడం చాలా ముఖ్యమైనదని ఖ్యాతి గడించవచ్చని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా॥ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్లో వారికి ప్రతిష్టాత్మక యూనివర్శల్ ఐకాన్ అచీవర్ అవార్డ్ 2024 రావడంతో ఏర్పాటు చేసిన ప్రత్యేక అభినందన సభకు ముఖ్య అతిధిగా హాజరై నరేందర్ రెడ్డి మాట్లాడారు. గత 34 సంవత్సరాలుగా అల్ఫోర్స్ తెలంగాణ విద్యరంగంలో అనేక పెనుమార్పులు తీసుకురావడమే కాకుండా ఎంతో మంది విద్యార్థులను ప్రతిభావంతులుగా చేసిందన్నారు. తల్లిదండ్రుల ఆశయాలను దృష్టిలో పెట్టుకొని విద్యనందిస్తూ అగ్రగామిగా నిలుస్తున్నామని హర్షం వ్యక్త చేశారు. అల్ఫోర్స్‌లో చక్కటి ప్రణాళికలతో విద్య నందిస్తున్నందుకు యూ.ఏ.ఇ. చెందిన జెనటిక్స్ అల్టిమా వారు యూనివర్శల్ ఐకాన్ అచీవర్ అవార్డ్ 2024ని ప్రకటించి, వారి ప్రతినిధి ద్వారా పంపించారని చెప్పారు. ఈ అవార్డు రావడానికి కృషి చేసిన పరిపాలన విభాగం వారికి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు సిబ్బందికి ధన్యవాదాలు ఆయన తెలిపారు. అవార్డు రావడం పట్ల విద్య సంస్థల యాజమాన్యాలు, విద్యార్థి సంఘాలు, యువజన సంఘాలు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

# టియుడబ్ల్యూజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులకు ఘన సన్మానం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టియుడబ్ల్యూజె జర్నలిస్టు సంఘంలో జగిత్యాలకు చెందిన డిజిటల్ మీడియా సభ్యుడిగా టివి సూర్యం,రాష్ట్రదాడుల కమిటీ సభ్యుడిగా ఆదిల్ నియామకమైన సందర్భంగా రిపోర్టర్ మోసిక్ ఆధ్వర్యంలో శుక్రవారం రహమాతపురలోని మోసిక్ స్వగృహంలో వారిని సన్మానించారు. వారితో పాటుగా పట్టణ వైశ్య సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయిన ఊటూరి నవీన్‌ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు,పూర్వ జాతీయ కౌన్సిల్ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్,తోటి పాత్రికేయులు ఎండి జహీర్,ఫజల్ బేగ్,నఫీసియా,మజీద్ అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ ఖురేషి,మహమ్మద్ నజీమ్,సులేమాన్ తదితరులు పాల్గొన్నారు.



# వరి అగ్గితెగులు, బ్యాక్టీరియా పై అవగాహన

బోయినిపల్లి, ప్రభాత వార్త:



బోయినిపల్లి మండలం బూరుగుపల్లి, మరల నర్సింగాపూర్ గ్రామాలలో ప్రస్తుత వాతావరణ పరిస్థితులు వల్ల వరి పంటలలో అగ్గితెగులు, బ్యాక్టీరియా ఎండాకు తెగులు వ్యాప్తి ఎక్కువయ్యే అవకాశం ఉందని ఏవో ప్రణీత తెలిపారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ.... ఆకుల పైన నూలు కండె ఆకారంలో ఎర్రటి మచ్చలు ఏర్పడి పసుపు రంగు అంచు కలిగి ఉంటాయని, నివారణకు యూరియా వాడకాన్ని తగ్గించాలని, అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుటకు చిరుపొట్ట దశలో ఎంఓపి ని 12 కిలోలు ఎకరానికి వేసుకోవాలని సూచించారు. ఆకుల పైన లక్షణాలు కనిపిస్తే నివారణకు ట్రై సైక్లజోల్ 0.6 జిఎం లేదా పాసోప్రొఫియోలిన్ 1.5 ఎంఎల్ లేదా కాసుగమైసిన్ 2.5 ఎంఎల్ లీటర్ నీటికి కలిపి 7 నుండి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలని తెలిపారు. బ్యాక్టీరియా ఎండాకు తెగులుకు ఆకు చివర్ల నుండి ఎండిపోతూ క్రమంగా పొలం అంతా ఎండిపోయినట్లు కనిపిస్తుంది. దీనికి నివారణ లేదని, లక్షణాలు కనిపించగానే నీరు పెట్టకూడదని, యూరియా వాడకాన్ని తగ్గించాలని, అలాగే రోగ నిరోధక శక్తిని పెంచుటకు చిరుపొట్ట దశలో ఎంఓపి ని 12 కిలోలు ఎకరానికి వేసుకోవాలని సూచించారు.

## దేశరాజుపల్లిలో మెడికల్ క్యాంపు

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం దేశరాజుపల్లి గ్రామంలో సీజనల్ వ్యాధుల నివారణ కు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ అరుణ్ కుమార్ నేతృత్వంలోని కానిపర్తి ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ కేంద్రం ఈ శిబిరాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా నివారణ చర్యల పై ప్రజలకు అవగాహన కల్పించారు. 76 మంది గ్రామస్తులకు ఉచిత మందుల పంపిణీ, గ్రామస్తులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించగా 8 జ్వరాల కేసులు పరీక్షించగా నెగిటివ్ గా తేలిందన్నారు. డ్రై డే ప్రోగ్రాం, ఆయిల్ బాల్స్, టెమిఫాస్ పాస్ స్ప్రే, ఫాగింగ్ ద్వారా నీరు నిలిచిపోవడం, దోమల వృద్ధిని నిరోధించడం వంటి కార్యక్రమాలు చేస్తున్నామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కానిపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ అరుణ్ కుమార్, హెచ్ఈవో రవీందర్, హెల్త్ అసిస్టెంట్లు గోవర్ధన్, రాము, ఏఎన్ఎం లావణ్య, ఆశా వర్కర్లు రజిత, కావ్య, రాణి, సంధ్య, కోమల, స్థానిక గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ కు ప్రజలు బై బై చెప్పాలి

## మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్

జమ్మికుంట, ప్రభాత వార్త:



ప్లాస్టిక్ కవర్లకు ప్రజలు బై బై చెప్పాలని జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అన్నారు. శుక్రవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మహిళా సంఘ సభ్యులకు ప్లాస్టిక్ నివారణ పై మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వార్డులలోని సంఘ సభ్యులు చెత్తను వేరుచేయాలని, తడిచెత్త, పొడి చెత్త వేరు చేసి మున్సిపల్ వాహనానికి అందించాలని అన్నారు. కూరగాయలు, కిరాణా సామాన్లు కొనేందుకు వెళ్ళేటప్పుడు ప్లాస్టిక్ కవర్లు కాకుండా జ్యూట్ బ్యాగ్స్ ఉపయోగించాలని అన్నారు. నీరు నిల్వ ఉన్న ఎప్పటికప్పుడు నీరును పారాబోయాలని అన్నారు. లేని యెడల దోమలు వ్యాప్తి చెంది డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ రాజిరెడ్డి, ఇంచార్జీ టిఎంసి మానస, హెల్త్ అసిస్టెంట్ మహేష్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, సిఎల్ఆర్పీ జ్యోతి, ఆర్పీలు ఉమాదేవి, విజయ లక్ష్మి, అనూష, భాగ్యలక్ష్మి, షాహీనాలతో పాటు పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జమ్మికుంట మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

### అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

జమ్మికుంట, ప్రభాత వార్త:



జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 30 వార్డులలో సిసి రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, ఇతర అభివృద్ధి పనులకు నిధులకు కేటాయింపు, బతుకమ్మ, దసరా పండుగ వేడుకల ఏర్పాట్లతో పాటు ఇతర పనులకు బిల్లుల చెల్లింపుకు 31 అంశములను సభలో ప్రవేశపెట్టగా కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ దేశిని స్వప్న కోటి, మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్, వార్డు కౌన్సిలర్లు, మేనేజర్ రాజిరెడ్డి, ఏఈ నరేష్, టిపివో శ్రీధర్, కార్యాలయ సిబ్బంది వాణి తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్ వార్త



## హుజూరాబాద్ లో డ్రై డే కార్యక్రమం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజూరాబాద్ మున్సిపల్ పరిధిలోని 8, 10వ వార్డులలో శుక్రవారం డ్రై డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ గందె రాధిక మాట్లాడుతూ... వార్డు ప్రజలు పరిసరాల పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. మురికి కాలువలో చెత్తాచెదారం వేయకుండా ప్రతిరోజు ఇంటింటికి వచ్చే పారిశుద్ధ్య తోపుడు బండ్ల వారికి చెత్తను అందించాలని అన్నారు. దోమలు వృద్ధి చెందకుండా ఇంటి పరిసరాలలో వర్షపు నీరు, మురుగు నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 8వ వార్డు సభ్యులు బొరగాల శివ కుమార్, 10వ వార్డు సభ్యులు గోవిందుల స్వప్న, కమిషనర్ సల్వాది సమ్మయ్య, కార్యాలయ మేనేజర్ రావుల భూపాల్ రెడ్డి, సానిటరి ఇన్స్పెక్టర్ కిషన్ రావు, వార్డు అధికారులు, సానిటరీ జవాన్ ఆర్. సుధీర్, ఆశ వర్కర్, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ఐ వేముల లక్ష్మణ్ కు సన్మానం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన వేముల లక్ష్మణ్



ఇటీవల ఎస్ఐగా పదవి బాధ్యతలు స్వీకరించారు. కాగా శుక్రవారం లక్ష్మణ్ ను పద్మశాలి సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. నేటి యువత లక్ష్మణ్ ను ఆదర్శంగా తీసుకోవాలని పలువురు వక్తలు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు సంగెం సత్యనారాయణ, జిల్లా కో కన్వీనర్ చిలుకమారి శ్రీనివాస్, కన్వీనర్ అడిచెర్ల శ్రీనివాస్, పొరండ్ల రమేష్, బండారి సదానందం, గ్రామ అధ్యక్షులు ముషం గణేష్, సర్పంచ్ చేరాల మనోహార్, చేరాల హరికృష్ణ, కొక్కుల సమ్మయ్య, కూరపాటి రామచంద్రం, జడల అశోక్, ఇప్పలపల్లి చంద్రశేఖర్, మంద బిక్షపతి, కుడికాల సాయి తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెట్ యార్డుకు వరుసగా మూడు రోజులు సెలవులు

### పత్తి గరిష్ట ధర రూ. 7800

జమ్మికుంట, ప్రభాత వార్త:

జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో శుక్రవారం పత్తి గరిష్ట ధర రూ. 7800 పలికింది. శుక్రవారం 18 వాహనాలలో 99 క్వింటాళ్ళ విడి పత్తిని మార్కెట్ యార్డ్ కు రైతులు విక్రయానికి తీసుకువచ్చారు. పత్తి గరిష్ట ధర రూ. 7800, మోడల్ ధర రూ. 7600, కనిష్ట ధర రూ. 6200 ధరలు నిర్ణయించి ఖరీదు వ్యాపారులు పత్తిని కొనుగోలు చేశారు. 8 మంది రైతులు 14 క్వింటాళ్ళ పత్తిని సంచుల్లో విక్రయానికి తీసుకువచ్చారు. సంచుల్లో తీసుకువచ్చిన పత్తి గరిష్ట ధర రూ. 7011, మోడల్ ధర రూ. 6651, కనిష్ట ధర రూ. 6511 పలికింది. మార్కెట్ యార్డుకు వరుసగా మూడు రోజుల పాటు సెలవులు ప్రకటించారు. శనివారం వారాంతపు మార్కెట్ యార్డ్ కు సెలవు. ఆదివారం మార్కెట్‌కు సాధారణ సెలవు. సోమవారం జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి సంతాపం తెలియజేస్తూ ఆడ్తి, ఖరీదు వ్యాపారస్తులు విన్నపం మేరకు మార్కెట్ యార్డ్‌కు సెలవు ప్రకటించారు. తిరిగి 24వ తేదిన మంగళవారం మార్కెట్ ప్రారంభం అగునని మార్కెట్ అధికారులు ప్రకటనలో తెలిపారు.

# మంగళపల్లిలో పోషణమాసం

చొప్పదండి ప్రభాతవార్త:

మండల పరిధిలోని మంగళపల్లి గ్రామంలో ఐసిడిఎస్ గంగాధర ప్రాజెక్టు ఆధ్వర్యంలో పోషణమాసం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. పౌష్టికాహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషకాహార లోపం వల్ల సంభవించే అనార్థాలను వివరించారు. అనేమియా, కిచెన్‌గార్డెన్, ఆరోగ్య మహిళా పూర్వ ప్రాథమిక విద్యపై అవగాహన కల్పించి గర్భిణి స్త్రీలకు శ్రీమంతం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం సుజాత, అంగన్‌వాడి టీచర్ సరోజ, మాజీ సర్పంచ్‌వెల్మ నాగిరెడ్డి, నాయకులు గడ్డం మోహన్ రెడ్డి, ఆశవర్కర్లు పలువురు తల్లులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## రూ.37,500 కోట్ల టర్నోవర్‌తో రూ.2388 కోట్ల నికర లాభాలు సాధించిన సింగరేణి

**- కార్మికులకు 33శాతం లాభాల వాటా ఇప్పించేందుకు ఒప్పించాం**

**- ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి కార్మికుల సమష్టి కృషి, ప్రభుత్వ సహకారంతో మునుపెన్నడూ లేని విధంగా సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరానికి 70.02 మిలియన్ టన్నుల ఉత్పత్తితో 37,500 కోట్ల టర్నోవర్ చేసి, దాదాపు 2388 కోట్ల నికర లాభాలు సింగరేణి సాధించిందని ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ తెలిపారు. ఈ లాభాల నుంచి కార్మికులకు 33శాతం వాటా చెల్లించచేందుకు యాజమాన్యంను ఒప్పించామని, తెలిపారు. మునుపెన్నడూ లేని విధంగా కాంగ్రెస్ ప్రజా పాలనలో 33శాతం అంటే 788 కోటుల కార్మికులకు యాజమాన్యం చెల్లించనున్నదని తెలిపారు. దీంతో సగటున ఒక్కో కార్మికునికి 1.90 లక్షల రూపాయల చొప్పున రానున్నాయని తెలిపారు. అంతేగాకుండా కార్మికుల కోసం నూతన క్వార్టర్ల నిర్మాణం, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం, కార్మికుల పిల్లల కోసం ఇంటి గ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణం వంటి కార్య క్రమాలు చేయనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రులతో పాటు కోల్ బెల్ట్ ఎమ్మెల్యే, ఐఎన్‌టియుసి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించండి

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీగా తనకు అవకాశం కల్పించాలని పులి ప్రసన్నకుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళావాల, శ్రీవాణి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల లెక్చరర్లతో ప్రసన్న కుమార్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొన్నటి వరకు రాజకీయ నాయకులు ఓట్లు వేయిస్తే గెలుస్తూ వస్తున్నామని, మన వ్యవస్థను మార్చుకోవాలని, విద్యా వ్యవస్థలతో ఎవరూ పని చేసి ఉంటారు ఆ సమస్యలు వారికే తెలుస్తాయని అన్నారు. 18 ఏళ్ల నుంచి నిరుద్యోగ సమస్యలపై పోరాడుతున్నానని, తనకు అవకాశం కల్పిస్తే శాసన మండలిలో నిరుద్యోగ సమస్యలను లేవనెత్తుతానని అన్నారు. ఈ నెల 28న తన ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయనున్నట్లు ప్రసన్న కుమార్ తెలిపారు.



## బిసి డిక్లరేషన్ అమలు చేయాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త.



అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ తక్షణమే అమలు చేయాలని బిసి సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షులు నోమూరి శ్రీధర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు శుక్రవారం నిరసన చేపట్టారు. అనంతరం నోమూరి శ్రీధర్ మాట్లాడుతూ తక్షణమే కుల గణన చేపట్టి, స్థానిక సంస్థల్లో 42శాతం బిసి రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీకి వినతి అందజేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల సంజీవ్ గౌడ్, జాతీయ బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు నోమూరి శ్రీధర్, అలువాల రాజేందర్, రంగు రాజేశం, నారగోని శివ కుమార్ గౌడ్, వేల్పుల నాగసూర్య, మేకల సాయి ప్రణయ్, కొక్కుల అభినయ్, దాసరి శ్రీనివాస్, అడ్డగుంట అభిలాష్ తదితరులున్నారు.

## సింగరేణి కార్మికుల వెన్నంటే ఐఎన్‌టియుసి

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి కార్మికుల వెన్నంటే ఐఎన్‌టియుసి ఎల్లప్పుడూ ఉంటుందని యూనియన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నరసింహ రెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మిపతి గౌడ్, జిల్లా అధ్యక్షులు వడ్డెపల్లి దాస్‌లు అన్నారు. సింగరేణి ఆర్జీ 1 పరిధిలోని జిడికె ఓసిపి 5 ప్రాజెక్ట్‌పై శుక్రవారం యూనియన్ గేట్ మీటింగ్ ఆర్జీ 1 ఉపాధ్యక్షులు కె.సదానందం ఆధ్వర్యంలో ఫిట్ సెక్రటరీ ఐ.ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సొంతింటి కల నెరవేరుస్తామని, పెర్క్స్‌పై విధించే ఇన్‌కంట్యాక్స్ రద్దు చేయిస్తామని, లాభాల వాటాను త్వరలో ఇప్పిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు గడ్డం కృష్ణ, పోతరవేన సమ్మయ్య, బేబీ శ్రీనివాస్, గండ్ర దామోదర్ రావు, మండ రమేష్, నీరటి సాగర్, బూర జగన్, ఎదులాపురం శ్రీనివాస్, ఆర్‌డి చారి, తాటికొండ అంజయ్య, చిందం శ్రీనివాస్, కోర శ్రీనివాస్ తదితరులున్నారు.

## ఈ నెల 30 దూర్య విద్యలో అడ్మిషన్లకు చివరి తేదీ

గోదావరిఖని, ప్రభాతవార్త.

కాకతీయ విశ్వ విద్యాలయం దూర విద్య కేంద్రంలో డిగ్రీ, పీజీ అడ్మిషన్లకు ఈ నెల 30 చివరి తేదీ అని డైరెక్టర్ ప్రొఫెసర్ వి.రామచంద్రం ఒక ప్రకటనలో తెలిపారు. డిగ్రీ చేరడానికి ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు అర్హులని, పిజి కోర్సులు చేయడానికి డిగ్రీ పాసైన వారికి కోర్సులు చేయడానికి అవకాశం కలదని తెలిపారు. దూర ప్రాంతాల వారు కూడా ఆన్‌లైన్‌లో అప్లై చేసుకోవడానికి అవకాశం ఉందని చెప్పారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ ప్రొఫెసర్ రామచంద్రం సూచించారు. మరిన్ని వివరాలకు 8341385000 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన కోరారు.

## మంత్రిని కలిసిన సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి

**- ఫౌండేషన్ 17వ వార్షికోత్సవానికి ఆహ్వానం**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును హైదరాబాద్‌లో సదాశయ ఫౌండేషన్ జాతీయ ప్రధాన కార్యదర్శి సిహెచ్.లింగమూర్తి కలిశారు. సదాశయ ఫౌండేషన్ 17వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఈ సందర్భంగా మంత్రిని ఆయన ఆహ్వానించారు. అనంతరం శాలువాతో సత్కరించారు. నేత్ర, అవయవ, శరీర దాన సందర్భంలో ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి సమర్పించారు. జీవ ప్రదాతలు సంచికను ఈ సందర్భంగా మంత్రికి అందజేశారు. దీనికకి సానుకూలంగా స్పందించిన మంత్రి వెంటనే ఓఎస్‌డిని పిలిచి నోట్ ఫుటప్ చేయమన్నారు.

## సమస్యలను దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 13వ డివిజన్‌లో నెలకొన్న సమస్యలను దృష్టికి తీసుకు వస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ అన్నారు. 13వ డివిజన్ గోదావరిఖని విఠల్ నగర్‌లో గత 8 రోజుల నుంచి ఆర్‌కె గ్రూప్ డైరెక్టర్ కటుకు ప్రవీణ్ తన మెనిఫెస్టోతో కూడిన కరపత్రాలను ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, తనను ఆదరించి, ఆశీర్వదిస్తే రుణం తీర్చుకుంటానని అన్నారు.

# పెద్దపల్లి వార్త

పెద్దపల్లి, ఎలిగేడు, ధర్మారం, సుల్తానాబాద్, ఓదెల, కొత్తపల్లి, కొలనూర్, జూలపల్లి, కాల్వశ్రీరాంపూర్, గోదావరిఖని, అనంతారం, పాలకుర్తి, యైటింక్లైన్ కాలనీ

## గాయత్రిలో స్వచ్ఛతా హీ సేవా

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పిజి కళాశాలలో కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాల ఆవరణలోని పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్, ఇతర వ్యర్థ పదార్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను ఉద్దేశించి కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.ఎ.సమద్, ప్రిన్సిపల్ రవీందర్ తదితరులున్నారు.

## వారసంతలో స్వచ్ఛతా స్పెషల్ క్యాంపెయిన్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీలోని వారసంతలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్‌ను సింగరేణి ఆర్జీ 2 ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టారు. నోడల్ అధికారి, అఫిషియేటింగ్ ఎస్‌ఓటూజిఎం ఎస్.సంతోష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారసంతలో చెత్త చెదారాన్ని తొలగించి, పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహా రావు, పర్యావరణ అధికారి సురేష్ బాబు, ఇఇ సివిల్ వినయ్ సాగర్, ప్రతాపగిరి రాజు, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహమ్మద్, డిప్యూటీ పర్సనల్ మెనేజర్ వేణుగోపాల్, ఫారెస్ట్ అధికారి నవీన్ కుమార్ తదితరులున్నారు.

## జిఎం కార్యాలయంలో స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్

గోదావరిఖని, ప్రభాతవార్త.

స్వచ్ఛత స్పెషల్ క్యాంపెయిన్ 4.0 కార్యక్రమాన్ని సింగరేణి ఆర్జీ 1 ఆధ్వర్యంలో స్థానిక జిఎం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఎస్‌ఓటూజిఎం ఎం.రాంమోహన్ ముఖ్య అతిథిగా హాజరైన ప్రతిజ్ఞత చేయించారు. పరిశుభ్రత అనేది మనందరం మన దిన్య చర్యలో భాగంగా పెట్టుకొని ముందుకు సాగాలని, మన చుట్టూ ఉన్న వారికి కూడా స్వచ్ఛత గురించి అవగాహన కల్పిం,చి, పరిసరాల్లో చెత్తా చెదారం పడేయకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. అనంతరం జిఎం కార్యాలయంలో స్వచ్ఛతా కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు, ఎఐటియుసి జిఎం ఆఫీస్ ఇన్‌చార్జి రాజు, సిఎంఓఎఐ ప్రతినిధి క్రాంతి కుమార్, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, ఫైనాన్స్ మెనేజర్ ఆడిట్ మోహన్ రావు, సీనియర్ పిఓ సారంగపాణి, హనుమంత రావు, శ్రావణ్ తదితరులున్నారు.



## రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



ఈనెల 22 నుండి సిరిసిల్ల జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ అండర్ 18 విభాగంలో పాల్గొనేందుకు కరీంనగర్ జిల్లా జట్టు 6గురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణ తెలిపారు. బాలుర విభాగంలో అశ్రిత్ అబ్దుల్లా బాలికల విభాగంలో వైష్ణవి అంకిత అక్షయ అంజలి ఎంపికయ్యారని తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను శిక్షణ ఇచ్చిన ఫిజికల్ డైరెక్టర్ కె. కృష్ణను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, ఉపాధ్యాయ బృందం ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శారద, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జిల్లా స్థాయి సన్మాన గ్రహీతలకు ఘన సన్మానం

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో విద్యా సంస్థలను నిర్వహిస్తూ విద్యారంగంలో జాతీయ స్థాయి, జిల్లా స్థాయి అవార్డులను పొందిన కరస్పాండెంట్లను చొప్పదండి ట్రస్మా మండలశాఖ అధ్యక్షులు గుర్రం ఆనందరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు ఆల్ ఇండియన్ ప్రైవేటు స్కూల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైద్రాబాద్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి అవార్డు విద్యావేత్త పుల్యాల లక్ష్మారెడ్డికి లభించగా రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామానికి చెందిన సెయింట్ మదర్ థెరిస్సా కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్‌కు రావడంతో వారి ఇద్దరిని ట్రస్మా ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్లు కునమల్ల దేవానంద్, తమ్మడి కనకరాజు, కడారి రవికుమార్, కొండ గంగయ్య, పాల్గొన్నారు.

## అంధకారంలో మగ్గుతున్న వెంకటాపురం మండలం

**ములుగు జిల్లా క్రైమ్ (వెంకటాపురం), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** వెంకటాపురం మండలంలో శుక్రవారం మధ్యాహ్నం గాలి వానతో కూడిన భారీ వర్షం పడింది. అకాలముగా కురిసిన ఈ గాలివానకి చిరుతపల్లి గ్రామంలో విద్యుత్తు తీగలపై చెట్లు విరిగి పడటంతో వెంకటాపురం సబ్ స్టేషన్‌లో విద్యుత్ నియంత్రికలు ధ్వంసం అయ్యాయి. మండల కేంద్రం ఐన వెంకటాపురం పట్టణం సైతం అంధకారంలో మగ్గుతున్నది. ఈ ఆకస్మిక విపత్తుతో వెంకటాపురం మండలంలో ఉన్న 24 గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. వాతావరణంలో ఆకస్మికంగా చోటు చేసుకున్న మార్పులతో శుక్రవారం మధ్యాహ్నం నుండి వచ్చిన గాలి వానతో మధ్యాహ్నం మూడు గంటల నుండి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అంతేకాక వెంకటాపురంలో 132 కెవి విద్యుత్ సబ్ స్టేషన్‌లో కూడా బ్రేకర్స్ డౌన్ అయ్యాయి. సుమారు 25 మందికి పైగా విద్యుత్ సిబ్బంది అదనపు సిబ్బందితో ఏడిఈ ఆకిటి స్వామి రెడ్డి పర్యవేక్షణలో ఏఈ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో సిబ్బంది వెంకటాపురం సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులలో నిమగ్నమయ్యారు. రాత్రి 8.30 గంటల వరకు కూడా వెంకటాపురం మండల పరిసర ప్రాంతాల్లో ఉన్న 25 గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించలేదు. కారు చీకట్లను సైతం లెక్కచేయకుండా విద్యుత్ శాఖ తన సిబ్బందితో మరమ్మత్తులు చేపట్టింది. అర్ధరాత్రి సమయంలో కూడా ప్రజలకు విద్యుత్ అందించే తమ సిబ్బంది పనిచేస్తున్నారని, ఎంత కష్టతరమైన విద్యుత్ పునరుద్ధరణ చేసి విద్యుత్ అందిస్తామని వెంకటాపురం ఏడీఈ ఆకిటి స్వామి రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

## శాలివాహన రిజిష్టర్ ప్రతిభ పురస్కారానికి గంగాధర నర్సయ్య ఎంపిక

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వర్తిస్తున్న గంగాధర నర్సయ్య శాలివాహన విశిష్ట ప్రతిభ పురస్కారం 2024కు ఎంపికయ్యారు. ఈ మేరకు ఆయనకు శాలివాహన చారిటబుల్‌ట్రస్టు నుండి ఆహ్వానం అందింది. సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రాలలో శాలివాహన ఉత్తమ గురువులను గుర్తించి నిర్వాహకులు ఈ పురస్కారాలను అందజేస్తున్నారు. ఈ సందర్భంగాఆయనను పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

## ఏచూరి సీతారామ్ మరణం తీరని లోటు

**ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి భీరెడ్డి సాంబశివ**




**ఏటూర్‌నాగారం, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** ఏచూరి మరణం దేశానికే తీరనిలోటని ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర కార్యదర్శి భీరెడ్డి సాంబశివ అన్నారు. మండల కేంద్రంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి జాగటి రవి తేజ అధ్యతన శుక్రవారం ఏర్పాటు చేసిన సంస్మరణ సభకు ముఖ్య అతిథులుగా సాంబి శివారెడ్డి, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి. దావూద్ హాజరై మాట్లాడుతూ సీతారాం ఏచూరి 1974లో ఎస్ఎఫ్ఐలో చేరి జేఎయు యూనివర్సిటీ సమస్యలపై పోరాడారని, ఎమర్జెన్సీ కాలంలో విద్యార్థి హక్కులపై పోరాడుతూనే నాటి ప్రధాని ఇందిరాగాంధీ ముందు ధైర్యంగా నిలబడి కొట్లాడారని, 1977 నుండి 1978వరకు వరుసగా మూడు సార్లు జేఎన్‌యు విద్యార్థి సంఘం అధ్యక్షులుగా పని చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. 1984లో జాతీయ అధ్యక్షులుగా పని చేశారని, దేశంలో ఎస్ఎఫ్ఐ ఎ న్ని నిర్బంధాలకు గురైనా ఎ దుర్కొని బలమైన విద్యార్థి సంఘంగా అన్ని విశ్వ విద్యా లయాల్లో విజయ బావుటా ఎగరవేసిందని తెలిపారు. విద్యార్థి సంఘంలో పని చేస్తున్న సమయంలో అనేక ఉద్యమాలు, పోరాటాల గురించి అధ్యయనం చేస్తూనే ప్రపం దేశాల్లో కమ్యూనిస్టు, కార్మిక ఉద్యమాలకు అండగా నిలిచారని పేర్కొన్నారు. దేశంలో అణగారిన వర్గాలకు రాజ్యాంగం ఇచ్చిన హక్కులు సామాజిక హక్కులకై అలుపెరగని ఉద్యమాలు చేశారని, పార్లమెంట్‌లో హక్కుల కోసం రాజ్యాంగ రక్షణ కోసం ఏచూరి పోరాడారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రవి, మండల అధ్యక్షులు ముక్కెర ధనుష్, స్వామి, హేమాన్, నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి సంస్థాగత సభ్యత్వ నమోదు

**ములుగు జిల్లా క్రైమ్ (నూగూరు వెంకటాపురం), సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** దేశ రాజకీయాల్లో బిజెపి పార్టీ సభ్యత్వ నమోదులో మొదటి స్థానంలో ఉందని బిజెపి ములుగు జిల్లా అధ్యక్షులు రంగా కిరణ్ అన్నారు. శుక్రవారం బిజెపి సమావేశం రహదారుల విశ్రాంతి భవనం యందు జరిగింది. ఈ సమావేశం మండల సభ్యత్వ నమోదు కన్వీనర్ రామెల్ల రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో భద్రాచలం నియోజక కన్వీనర్ త్రినాధరావు, నాయకులు కుంజ ధర్మా, అట్లూరి రఘురాం అతిథులుగా పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షులు రంగా కిరాం మాట్లాడుతూ ప్రపంచంలో బిజెపి మొదటి స్థానంలో ఉందన్నారు. గత సభ్యత్వాలు 18 కోట్లు ఉండగా నేడు 20 కోట్లకు బిజెపి పార్టీ శ్రీకారం చుట్టిందన్నారు. ప్రజలు అందరు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని పిలుపు నిచ్చారు. వాజేడు, వెంకటాపురం మండలాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమంతో నూతన ఉత్తేజాన్ని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సాధనపల్లి విజయ్ కుమార్, లక్ష్మీపతి, సంక హేమసుందర్, చిట్టెం ఈశ్వరరావు, అంకాల దుర్గ, కిషన్ నవీన్, తోట సతీష్, మట్టి రమేష్, కుంజ నరేందర్, రామెల్ల రాజు, నవీన్ సురేష్, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## రుక్మాపూర్ సైనిక్ స్కూల్ సమస్యలను పరిష్కారించాలని వినతి

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ స్కూల్ లో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కారించాలని పేరెంట్స్ కమిటీ చైర్మెన్ భూత్కురి శంకర్ ఆధ్వర్యంలో సాంఘిక సంక్షేమశాఖ ప్రత్యేకాధికారి భీమయ్యకువినతి పత్రం అందజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత ఉందని శిక్షకులు లేరని తక్షణమే భర్తీ చేయాలని సూచించారు. భర్తీ చేయకుంటే పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన చెపట్టవల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ నాయకులు రాఘవ, సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## ఇన్‌పుట్ డీలర్స్ క్షేత్రస్థాయి సందర్శన

చొప్పదండి ప్రభాతవార్త:



జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన 40 మంది ఇన్‌పుట్ డీలర్స్ వ్యవసాయ క్షేత్రస్థాయి క్షేత్రాన్ని సందర్శించారు. ఈ మేరకు శుక్రవారం మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామానికి చెందిన ఉత్తమ జాతీయ స్థాయి అవార్డు గ్రహీత మావురవు మల్లికార్జున్ రెడ్డి వ్యవసాయక్షేత్రాన్ని సందర్శించగా ఆయన వ్యవసాయాన్ని ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో సాగు చేసేటు వంటి విభిన్న వరి వంగడాల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిడి ఎఫ్‌టిసి ఆత్మ, పిడి చతుర్‌నాయక్, విదేశి కార్యక్రమంలో ఫెలిటెటర్‌గా రాంచందర్‌రావు, ఎఫ్‌టిసి వ్యవసాయ అధికారి మమత తదితరులు పాల్గొన్నారు.

## బాలుర హై స్కూల్‌లో స్వచ్ఛతహీ సేవా

**చొప్పదండి ప్రభాతవార్త:** చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో స్వచ్ఛతహీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ కె. నాగరాజు ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చౌరస్తా నుండి ర్యాలీ రన్ స్వచ్ఛత ప్రతిజ్ఞ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యక్తిగత పరిశుభ్రత సింగిల్ యూజ్ వాడకం పై నిషేదం పరిసరాల పరిశుభ్రత తడిచెత్త పొడిచెత్త తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వెస్ట్ ఆర్ట్‌పై చేసిన కళా ప్రదర్శనను వారు తిలకించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైద్యుల రాజిరెడ్డి, మున్సిపల్ మేనేజర్ డి. ప్రశాంత్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది, నాయకులు మహేశుని మల్లేశం, కొత్తూరి నరేష్, పెరుమాండ్ల గంగయ్య, ఇప్పనపల్లి సాంబయ్య, దండె క్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# వేములవాడ వార్త

## వాకింగ్ ట్రాక్‌ను పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

వేములవాడ, ప్రభాతవార్త.

వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో 50వేల రూపాయలతో మొరం పోయించి చదును చేయించిన వాకింగ్ ట్రాక్‌ను శుక్రవారం మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి రాజు, మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్మన్, స్థానిక కాంగ్రెస్ నాయకులు అన్నారం శ్రీనివాస్‌లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వాకర్స్ కోరిక మేరకు అడగగానే 50వేల రూపాయలతో మొరం పోయించి చదును చేయించాలని అన్నారు. ఏపుగా పెరిగిన చెట్ల కొమ్మలు, చెత్త చెదారాన్ని తొలగించామని అన్నారు. మండల కార్యాలయానికి వచ్చే ఉద్యోగులకు, ఉదయం వాకింగ్ చేసే వాకర్స్‌కు ఇబ్బందులు ఉండకూడదని ఆలోచనతో ట్రాక్ సరిదిద్దామని అన్నారు.



## వన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్న గోపా సభ్యులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కు చెందిన గౌడ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ (గోపా) వారి ఆధ్వర్యంలో సభ్యులందరూ ఆడెల్లి పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం వారందరూ వన భోజనాల కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గోపా అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్ మాట్లాడుతూ... గోపా ను మరింత ముందుకు తీసుకెళ్ళి అభివృద్ధి చేయడానికి పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని, అలాగే గోపా సభ్యుల పైన, ప్రజలందరి పైన పోచమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గోపా పట్టణ అధ్యక్షులు దూలం సంపత్ గౌడ్, జిల్లా కార్యదర్శి పులి రాజు గౌడ్, పులి రాంగోపాల్ గౌడ్, జవాజి అంజయ్య గౌడ్, రేణుక మాత గౌడ సంఘం అధ్యక్షులు పొన్నం రవి, చంద్ర గౌడ్, కార్యదర్శి వెంగళ శ్రీకాంత్ గౌడ్, పొన్నం శ్రీధర్ గౌడ్, మల్లేశం, బత్తిని ఎల్లా గౌడ్, ఎగోళ్ళపు శ్రీనివాస్ గౌడ్, గోపా సభ్యులు పాల్గొన్నారు.

## నూకలమర్రిలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడా పోటీలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గత రెండు రోజులుగా ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో బాల బాలికలకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మండలంలోని ఏడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కబడ్డీ, ఖోఖో, వాలిబాల్, అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. శుక్రవారం క్రీడా పోటీలు ముగింపు సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల దాతగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత సంఘ స్వామి యాదవ్ వ్యవహరించారు. ఆటల్లో గెలుపొందిన విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ... బాల్యంలో విద్యార్థులకు క్రీడా పోటీలు అనేవి మానసిక ఉల్లాసంతో పాటు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సూచించారు. ప్రతి ఒక్కరు క్రీడల పై ప్రత్యేక దృష్టి సారించి శారీరక ధృడత్వాన్ని పెంపొందించుకోవాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం మాట్లాడుతూ... జిల్లా స్థాయిలో విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన కనబరిచి రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను కోరారు. జాతీయ కబడ్డీ క్రీడాకారులు బొడ్డు రాములు, వకుళాభరణం శ్రీనివాస్, మండల ఎస్‌జిఎఫ్ కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు హమీద్, రవీందర్ రావు, నాంపల్లి శ్రీనివాస్, అక్కనపల్లి దేవయ్య, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నార

## విజేతలకు బహుమతుల అందజేత

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామంలో రెండు రోజులుగా జరుగుతున్న క్రీడా పోటీలు శుక్రవారంతో ముగిశాయి. ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలలో విజేతలకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు సంఘం స్వామి యాదవ్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బూర సదానందం, కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్ మాట్లాడుతూ క్రీడలు స్నేహభావంతోపాటు మానసిక ఉల్లాసాన్ని ఇస్తాయని చెప్పారు. శారీరక ధృఢత్వానికి క్రీడలు ఎంతో దోహద పడుతాయని తెలిపారు. జిల్లా స్థాయిలో విద్యార్థులు క్రీడలలో ఉత్తమ ప్రదర్శన కనబరుస్తూ రాష్ట్ర స్థాయి, జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొడ్డు రాములు, వకుళాభరణం శ్రీనివాస్, ఎస్‌జిఎఫ్ కన్వీనర్ రమేష్, కో కన్వీనర్ జ్యోతి, వ్యాయామ ఉపాధ్యాయులు హమీద్, రవీందర్ రావు, శ్రీనివాస్, దేవయ్య, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు కొనుగోలు చేస్తే చర్యలు తప్పవు

### - తహశీల్దార్ శ్రీనివాస్

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండలంలో ప్రభుత్వ భూములు అమ్మిన, కొన్న చట్టపరమైన చర్యలు తీసుకుంటామని చందుర్తి తహశీల్దార్ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ చందుర్తి మండలంలో ప్రభుత్వ భూముల క్రయ విక్రయాలు జరిపితే చర్యలు తప్పవని అన్నారు. కొన్ని గ్రామాల్లో ప్రభుత్వ భూములను యంత్రాల ద్వారా చదును చేస్తున్నట్లు సమాచారం ఉందని, అలాంటి వారిపై చర్యలు తీసుకొని జిల్లా ఉన్నతాధికారుల ఆదేశానుసారం వాహనాలను సీజ్ చేసి, జరిమానాలు విధించడం జరుగుతుందని అన్నారు. ఎవరూ కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవద్దని అన్నారు.

## సైన్స్‌ఫేర్ లో సత్తా చాటిన వేములవాడ శిశు మందిర్ విద్యార్థులు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



కోరుట్ల శిశు మందిర్ కేంద్రంగా గత రెండు రోజులుగా నడుస్తున్న కరీంనగర్ విభాగ్ లెవెల్, నాలుగు జిల్లాల స్థాయి శిశు మందిర్ పాఠశాలల సైన్స్ ఫేర్ లో వేములవాడ శిశు మందిర్ విద్యార్థులు సత్తా చాటారు. చిరంజీవి మెరుగు ఆరాధన, కందుకూరి హాసిని, చిట్ల చందన శ్రీ, మంచికట్ల శివ రాజ్, మంతెన హర్షిత లు ప్రథమ స్థానంలో నిలవగా, చిరంజీవి చిలుక మనస్విని, రోహిణి, కీర్తన లు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ సందర్భంగా విజేతలైన విద్యార్థులను, సైన్స్ టీచర్లను పాఠశాల యాజమాన్యం అభినందించింది. గెలుపొందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో హైదరాబాద్ లో జరిగే సైన్స్ ఫేర్ లో పాల్గొంటారని పాఠశాల ప్రధానాచార్యులు చిలుక గట్టు తెలిపారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి

చందుర్తి, ప్రభాతవార్త.



గ్రామాల్లో క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని క్షయ వ్యాధి రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్లను మార్చడమే ప్రభుత్వ ధ్యేయమని ఆలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ఇంపాక్ట్ ప్రోగ్రాం జిల్లా అధికారి శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం చందుర్తి మండలం మల్యాల, సనుగుల సబ్ సెంటర్‌లో క్షయ వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అధిక సంఖ్యలో క్షయ వ్యాధి కేసులు మన దేశంలోనే నమోదు అవుతున్నాయని, దీని ద్వారా మరణాల సంఖ్య కూడా అధికంగా నమోదవుతున్నాయని అన్నారు. క్షయ అనే మహమ్మారిని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేసిందని, అందులో సిరిసిల్ల జిల్లా కూడా ఉందని అన్నారు. క్షయ వ్యాధి భారీన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టిబి ఛాంపియన్‌గా గుర్తించి, వారికి శిక్షణ నిర్వహించి, వారి ద్వారా వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ శశికళ, డాక్టర్ ఐశ్వర్య, నవీన్, హెల్త్ సూపర్ వైజర్ గంగాధర్, ఎఎన్ఎంలు రమాదేవి, పద్మ, మమత, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## కౌన్సిలర్ తండ్రి వర్ధంతికి హజరైన చల్మెడ

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



వేములవాడ పట్టణానికి చెందిన 27వ వార్డు కౌన్సిలర్ గోలి మహేష్ తండ్రి శంకరయ్య మొదటి వర్ధంతి శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జీ చల్మెడ లక్ష్మీ నరసింహ రావు హజరైై నివాళులు అర్పించారు. చల్మెడ వెంట పట్టణ ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్, నాయకులు వాసాల శ్రీనివాస్, ఉమర్, రఫీక్ తదితరులు ఉన్నారు.

# లింగ నిర్ధారణ చట్టరిత్య నేరం

## -డియంహెచ్‌వో మురళిధర్

మహబూబాబాద్, సెప్టెంబర్20,(ప్రభాతవార్త): లింగనిర్ధారణ చట్టరిత్య నేరం అని జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో గర్భస్థ పూర్వ, పిండ లింగ నిర్ధారణ చట్టం 1994పై ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి అడ్వైజరి కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ లింగ నిర్ధారణ, బాలికల పట్ల వివక్షత, ఎంటిపి చట్టంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు. గర్భిణీ స్త్రీలు పరీక్షల నిమిత్తం లింగ నిర్ధారణ కోసం అబార్షన్ కోసం అర్హతలేని వైద్యుల వద్దకు వెళ్లి తమ ప్రాణాలకు ప్రమాదం తెచ్చుకోవద్దన్నారు. స్కానింగ్ సెంటర్ల నిర్వహకులు చట్టం నియమాలకు లోబడి పరీక్షలు నిర్వహించాలని ఎవరైనా అప్పటికే అమ్మాయిలను కలిగి ఉండి తిరిగి పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని తెలుసుకోవడానికి వస్తే వారి వివరాలను తెలియజేసి పిహెచ్‌సి సిబ్బంది తమ పరిధిలోని గర్భిణీ స్త్రీలను ఫాలోఅప్ చేయాలన్నారు. అడ్వైజరి కమిటీ సభ్యులు జిల్లాలో బాలికల నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రత్యేక శ్రద్ధ వహించి క్షేత్రస్థాయి సిబ్బందితో తరుచూ సమావేశాలు నిర్వహించాలన్నారు. చట్టం ఉల్లంఘిస్తున్న వారి వివరాలను 104, 1098, 100కి సమాచారం ఇవ్వాలన్నారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, డాక్టర్ జగదీశ్వర్, సిడిపివో శిరీష, డిపిఆర్‌వో రాజేంద్రప్రసాద్, వెంకటస్వామి, కె.ప్రసాద్, కెవి రాజు, రామకృష్ణ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



# దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లాకేంద్రంలో అమ్మఒడి చారిటబుల్ ట్రస్ట్ 6వ వార్షికోత్సవం సందర్భంగా పర్యావరణ పరిరక్షణ కోసం కృషిచేసిన కార్యక్రమాలకు గాను మహబూబాబాద్ జిల్లాకు చెందిన హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నకు విశిష్టత సేవారత్న పురస్కారం వరించింది. ఈ నెల 29న జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ అల్లాడి శ్రీనివాస్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా సంఘమిత్ర కుటుంబ సభ్యులతో పాటు తెలంగాణ పర్యావరణ ప్రేమికులు, పలువురు ప్రముఖులు దైద వెంకన్నను అభినందించారు. ఈ మేరకు ట్రస్ట్ చైర్మన్‌కు దైద వెంకన్న ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# అంగన్వాడి వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలను ప్రభుత్వం మానుకోవాలి

## -సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు డిమాండ్

మహబూబాబాద్ టౌన్, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రంలో విద్యావ్య వస్థలో మార్పులు చేస్తూ అంగన్వాడి కేంద్రాలను నిర్వీర్యం చేసే కుట్రలకు రాష్ట్ర ప్రభుత్వం పాల్పడు తుందని వెంటనే అట్టి నిర్ణయాన్ని మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా పిడి కార్యాలయంలో అధికారి రాజుకు సంబంధిత వినతిపత్రాన్ని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యావ్యవస్థలో మార్పులు చేస్తామనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం ద్వారా ఐసిడిఎస్‌కు, అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్‌కు ఉపాధి ప్రశ్నార్థకమవుతుందన్నారు. ఇది నూతన విద్యావిధానం చట్టం అమల్లో భాగమని ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని దీనిపై జూలై21న రాష్ట్ర ప్రభుత్వానికి వినతిపత్రం అందజేశామని గుర్తుచేశారు. ఐసిడిఎస్ అంటే మాతా శిశుమరణాలను, పోషకాహార లోపాన్ని తగ్గించడం, డ్రాపౌట్లను తగ్గించడం లక్ష్యమని అన్నారు. 2020లో కేంద్రప్రభుత్వం తెచ్చిన నూతన విద్యావిధానం చట్టాన్ని దేశంతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ వ్యతిరేకిస్తున్నారన్నారు. అంగన్వాడి రిటైర్‌మెంట్ బెనిఫిట్ జీవో నెంబర్ 10 ప్రకారం టీచర్‌లకు రెండులక్షలు, హెల్పర్‌కు లక్ష చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బెస్త సంపూర్ణ, స్నేహబిందు, నాయకురాళ్లు తిరుపతమ్మ, స్వరూప, లలిత, సరోజ, నీలాదేవి, పద్మ, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# పల్లె దవాఖానాలో హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు

## -డియంహెచ్‌వో డాక్టర్ మురళిధర్

మహబూబాబాద్, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్(పల్లెదవాఖానా)ల్లో ఇక నుండి హెచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్య,ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మురళిధర్ అన్నారు. శుక్రవారం స్థానిక ఐఎంఎ హాలులో ఎంఎల్‌హెచ్‌పి డాక్టర్లు, ఏఎన్ఎంలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ హెచ్ఐవికి సంబంధించిన వివిధ అంశాలతో పాటు టెస్టింగ్ విధానాన్ని చూపించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఐసిటిసిలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఈ పరీక్షలు అందుబాటులో ఉండగా ఇక నుండి ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో కూడా చేయడం జరుగుతుందన్నారు. వివిధ లైంగిక సంబంధిత వ్యాధులను వివరించి హైరిస్క్ గ్రూప్‌లు, గర్భిణీ స్త్రీలకు తగిన కౌన్సిలింగ్ నిర్వహించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ సారంగం, డాక్టర్ నాగేశ్వర్‌రావు, డాక్టర్ సుధీర్‌రెడ్డి, ప్రోగ్రాం ఇంచార్జ్ జ్యోతి, కౌన్సిలర్ రమేష్, కెవి రాజు, రామకృష్ణ, సారయ్య, పల్లెదవాఖానా వైద్యులు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

# పంటసాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి

## -జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల

కురవి, సెప్టెంబర్20,(ప్రభాతవార్త): రైతులు సాగుచేస్తున్న పంటల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల వ్యవసాయ విస్తరణ అధికారులను ఆదేశించారు. శుక్రవారం పంట నమోదు పరిశీలనలో భాగంగా మండలంలోని నల్లెల గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రుణమాఫి కొరకు కుటుంబ నిర్ధారణకు అర్హులైన రైతులకు వెంటనే ఫ్యామిలీ గ్రూపింగ్ చేయాలని మండల వ్యవసాయ అధికారిని ఆదేశించారు. రైతులు వరినాట్లు వేసి నెలరోజులు దాటినందున రెండో దఫా యూరియా, 25కిలో పొటాష్ ఎకరాకు చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సింహరావు, ఎఈవో రాజేశ్వరి, వీఆర్ఏ గోసిపాషాలు పాల్గొన్నారు.



# పరిశుభ్రతతోనే వ్యాధులను నివారించవచ్చు

## -ప్రాథమిక వైద్యాధికారి రవి

మరిపెడ, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించడం ద్వారా వ్యాధులను నివారించవచ్చని మరిపెడ వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి అన్నారు. శుక్రవారం మండలంలోని ఎల్లంపేట గ్రామంలో జనవికాస సంస్థ ఆధ్వర్యంలో శ్రీసత్య లయన్స్ కంటి ఆసుపత్రి చారిటబుల్ ట్రస్ట్, ప్రథం ఎడ్యుకేషన్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి 180మంది రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ వర్షాకాలంలో వాతావరణంలో చోటుచేసుకునే మార్పుల ఫలితంగా సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్, చికెన్‌గునియా వంటి వ్యాధులతో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఉందని తెలిపారు. కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, దోమలు కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని తెలిపారు. ప్రతి ఒ క్కరు కంటి పరీక్షలు నిర్వహించుకోవాలని, నయనం ప్రధానం అన్నారు. మానవ శరీర భాగంలో కంటికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సీజనల్ వ్యాధులతో ప్రజలు బాధపడుతున్న సమయంలో ఉచిత వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ వైద్య శిబిరంలో ఐ స్పెషలిస్ట్ డాక్టర్ లయన్ రెడ్డినాయక్, బాలునాయక్, మోహన్‌నాయక్, అఖిల్, శ్రీహరిసింగ్, సరిత, లక్ష్మణ్, సురేష్, జుజ్జూరి ఉపేంద్ర, దొనికెన ఉపేంద్ర, ఏఎన్ఎంలు హుస్సేన్‌బి, మోహినమ్మ, ఆశా కార్యకర్తలు జ్యోతి, రమాదేవి, నీల, అంగన్వాడి టీచర్లు విజయ, నవనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

## -వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ రవిచంద్రన్

మరిపెడ, సెప్టెంబర్20,(ప్రభాతవార్త): విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఆర్.రవిచంద్రన్ విద్యార్థులకు సూచించారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని సీతారాంపురం ప్రైమరీ స్కూల్, వాసవిక్లబ్ ఆర్.రవిచంద్రన్ గారిచే బాత్‌రూంల్లో వాటర్ సప్లై కోసం వాటర్ ట్యాంకుకు నల్లా కనెక్షన్‌లు ఏర్పాటు చేసి ప్రారంభించారు. అదేవిధంగా విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు, పేద మహిళలకు చీరలు వితరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేద,బడుగు,బలహీన వర్గాల ప్రజలకు వారి పిల్లలకు ఎల్లవేళలా చేదోడువాదోడుగా ఉంటూ మా వంతు ఆర్థికసాయం చేస్తామని తెలిపారు. పేదల కోసం మరిన్ని స్వచ్ఛంద సేవా సంస్థలు ముందుకు వచ్చి ఇటీవల వర్షాలకు నష్టపోయిన పేదలను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవిక్లబ్ గవర్నర్ గంపా సాంబమూర్తి, వాసవిక్లబ్ అధ్యక్షుడు గర్రెపల్లి వెంకన్న, నాగేశ్వర్‌రావు, సురేష్, భద్రయ్య, కిరణ్, రాంబాబు, జానకిరాములు, మంజులాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మూడు గ్రామపంచాయతీల ఏకగ్రీవ తీర్మానం

కురవి, సెప్టెంబర్20,(ప్రభాతవార్త):



మండలం లోని మోద్గులగూడెం గ్రామ పంచా యతీకి సంబంధించిన మూడు గ్రామ పంచాయతీల తీర్మానం హైకోర్టులో కేసు కొట్టివేసిన నేపథ్యంలో మూ డు గ్రామపంచాయతీకు ఏకగ్రీవ తీర్మానం చేయడమైందని హైకోర్టు న్యాయమూర్తి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలకేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో ఎంపిడివోకు సంబంధించిన వివరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్యామల శ్రీనివాస్, ఆలయ ధర్మకర్త గడిల బిక్షపతి, రవి, కోడి రాములు, మాద మల్లయ్య, మాద శ్రీకాంత్, సుమన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీలో తెలంగాణ దేశానికే ఆదర్శం

**- ఎమ్మెల్యే చింతకుంట**

ఎలిగేడు,ప్రభాతవార్త :





కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చిన తెలంగాణ ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలిచిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు అన్నారు. శుక్రవారం ఎలిగేడు ప్రాథమిక సహకార సంఘం ఆవరణంలో కళ్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ ఎలిగేడు సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్నారు.తొలిసారి సహకార సంఘం సర్వసభ్య సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేకు సిబ్బంది స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతకుంట మాట్లాడుతూ రైతులకు సహకార సంఘాల ద్వారా రుణాలను అందజేసి వారిని ఆర్థికంగా బలోపేతం చేయడానికి సహకార ఎంతో కృషి చేస్తున్నాయ న్నారు.గత ప్రభుత్వం రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కోతలు విధించి రైతులను మోసం చేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నేను ఇచ్చిన మాట ప్రకారం ధాన్యాన్ని కోతలు లేకుండా కొనుగోలు చేశామన్నారు. సహకార సంఘంలో రైతులు దీర్ఘకాలిక స్వప్పకాలిక రుణాలు తీసుకొని పెట్టుబడికి వినియోగించుకొని రైతులు ఆర్థికంగా ఎదగడంతో పాటు సంఘాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకుపోతున్నారన్నారు. వర్షాకాలం సన్నవడ్లు పండించిన రైతులకు 500 బోనస్ అందజేస్తామని అన్నారు. నిరుపేద కుటుంబాలకు కళ్యాణ లక్ష్మీ పథకం ద్వారా అందించే ఆర్థిక సహాయం కుటుంబాలకు కొంత ఊరట కలిగిస్తుంది అన్నారు. 28 మంది లబ్ధిదారులకు 28 లక్షల 3 వెయ్యిల 248 విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, తహసీల్దార్ బషీరుద్దీన్, ఎంపీడీవో భాస్కరరావు, జిల్లా అసిస్టెంట్ రిజిస్టార్ వెంకటేశ్వర్లు,ధూళికట్ట బ్యాంకు మేనేజర్ రమేష్,డైరెక్టర్లు ఏలేటి వెంకటరెడ్డి, మధుకర్,కనకయ్య, రేవల్లే కనకమ్మ, కొప్పారా సత్తమ్మ,రేవెల్లి కనకమ్మ,అసంపల్లి రవి,ఆసంపెల్లి కమలమ్మలతో పాటు సీఈవో విక్రం,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సామ రాజేశ్వర్‌రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.

## పిఆర్‌టియు జిల్లా సహాధ్యక్షునిగా లక్ష్మణ్

పెద్దపల్లి, ప్రభాతవార్త.



పిఆర్‌టియు జిల్లా సహాధ్యక్షునిగా మంథని మండలం కాకర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు కోట లక్ష్మణ్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చొల్లేటి శ్రీనివాస్, పులిపాక కిషన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం బలోపేతానికి కృషి చేయాలని లక్ష్మణ్‌కు సూచించారు. కాగా తన నియామకానికి సహకరించిన సంఘం వ్యవస్థాపకులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శిలు శ్రీనివాస్, కిషన్‌లకు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు. విద్యా రంగ సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని పేర్కొన్నారు.


## పిఎం విశ్వ కర్మ యోజన మొదటి వార్షికోత్సవ వేడుకలు

పెద్దపల్లి, ప్రభాతవార్త.

పిఎం విశ్వ కర్మ యోజన మొదటి వార్షికోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రధాని మోడీ పాల్గొనే లైవ్ ఈవెంట్‌లో జిల్లా వాసులు పాల్గొంటున్నామని జిల్లా ట్రైనింగ్ సెంటర్ మెనేజర్ పల్లికొండ నరేష్ తెలిపారు. జిల్లాలో పిఎం విశ్వ కర్మ యోజనలో భాగమైన డటప్రో ట్రైనింగ్ సెంటర్‌ను వర్చువల్ కాన్ఫరెన్స్ మీటింగ్‌కు ఎంపిక చేయడం జరిగింది. ట్రైనింగ్ సెంటర్‌లో ట్రైనింగ్ పొందిన 550 మంది అభ్యర్థులతో ప్రధాని మోడీ వర్చువల్ కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి ట్రైనింగ్ సెంటర్‌లో పాల్గొన్నారు. కాన్ఫరెన్ ్స ద్వాం ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. అర్హత పొందిన వారికి ఒక లక్ష రూపాయల చెక్కును కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోడీ అందజేశారు. కార్యక్రమంను విజయవంతం చేసిన అభ్యర్థులకు ట్రైనింగ్ సెంటర్ మెనేజ్‌మెంట్ ధన్యవాదాలు తెలిపింది.

## మూలనపడ్డ ఫాగింగ్ యంత్రాలు

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల మండలంలోని చుట్టుప్రక్క గ్రామాలలో విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతూనే న్నాయి.జిల్లా వ్యాప్తంగా ముప్పై గ్రామ పంచాయతీలు ఉండగా ఫాగింగ్ యంత్రాలు మూల న పడడంతో దోమలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి.దీంతో జనం జ్వరాలు బారిన పడుతున్నారు.దోమలు నివారణ పారిశుద్ధ్యం నియంత్రణ చర్యలు కరువవడంతో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నట్లు ఆర్భాటంగా ప్రకటిస్తున్నా ఆచరణలో కనిపించడం లేదు.అని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా పోషన్ మాసం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామ అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం ఘనంగా పోషన్ మాసం పురస్కరించుకోని పౌష్టిక వారోత్సవాలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిధిగా ఎంపిడివో మేరుగు శ్రీధర్ హజరై మాట్లాడుతూ.... గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించడం, పుట్టబోయే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. అంతేకాకుండా బాలింతలకు సైతం పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపిడివో పోషణ అభియాన్ లో భాగంగా చిన్న పిల్లలకు అక్షర అభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్యామల దేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పానుగంటి సంధ్యారాణి, బొంగోని పద్మ, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

మానకొండూర్, ప్రభాతవార్త :



మండల పరిధిలోని వేగురుపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిఆర్‌డిఏ మండల ప్రత్యేక అధికారి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారాన్ని తీసుకున్నప్పుడే ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పోషక ఆహారంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏటీఎం నిరంజన్, సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు దాసరి మమత, బత్తిని మంజుల, తదితరులు పాల్గొన్నారు.

## కమ్యూనిటీ హాల్ మంజూరుకు కృషి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పోత్కపల్లి గ్రామంలోని గోపికృష్ణ పద్మశాలి సంఘం సభ్యులు శుక్రవారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణ రావు ను మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం గోపికృష్ణ పద్మశాలి సంఘం కమ్యూనిటి హాల్ మంజూరు కు కృషి చేయాలని వినతి పత్రం అందజేశారు. దీనికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే కమ్యూనిటి మంజూరు చేస్తామని చెప్పడంతో పద్మశాలి సంఘం నాయకులు, సభ్యులు వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ వంగ శ్రీనివాస్ యాదవ్, పద్మశాలి సంఘం అధ్యక్షుడు దబ్బెట మల్లేశం, గుండ్లపల్లి రాజేందర్, వేముల నరేందర్, ఆడెపు శ్రీనివాస్, వేముల శేఖర్, మామిడాల రవీందర్, ఆడేపు నరేందర్, గుడ్ల సదానందం, పద్మశాలి యువజన సంఘం మండల అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్, సిరిసేటి రాహుల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షకులకు ఇంటర్వ్యూలు

గోదావరిఖని, ప్రభాతవార్త.

సింగరేణి ఆర్జీ 1 సేవా సమితి ద్వారా వివిధ వృత్తి శిక్షణ కోర్సులలో శిక్షణ ఇచ్చే శిక్షకులకు స్థానిక సింగరేణి సేవా భవన్‌లో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆర్జీ 1 సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ హాజరయ్యారు. మొత్తం 62 మంది శిక్షకులకు ఈ సందర్భంగా ఇంటర్వ్యూలు చేపట్టారు. ఇంటర్వ్యూ పూర్తి పారదర్శకంగా నిర్వహించడం జరిగిందని, పూర్తి అర్హత, అనుభవం ఆధారంగా శిక్షకులను ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధికారులు ఆర్జీ 1 ఎస్ఓటూజిఎం రాంమోహన్, పర్సనల్ మెనేజర్ కిరణ్ బాబు, ఎజిఎం ఐఈడి ఆంజనేయులు, సీనియర్ పిఓ హనుమంత రావు తదితరులున్నారు.

## గంటల ప్రాతిపదికన బోధించుటకు అభ్యర్థుల నుండి ధరఖాస్తుల ఆహ్వానం

పెగడపల్లి- ప్రభాతవార్త :

తెలంగాణ ఆదర్శ పాఠశాల పెగడపల్లిలో గంటల ప్రాతిపదికన భోదించుటకు అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించన్నుట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. పిజిటి కెమెస్ట్రీ, పిజిటి ఇంగ్లీష్ బోధించుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కెమిస్ట్రీకి (ఎమ్మెస్సీ కెమిస్ట్రీ బిఈడి), ఇంగ్లీష్ సబ్జెక్టుకు( ఎం.ఏ ఇంగ్లీష్ బిఈడి) అర్హత ఉండాలన్నారు. అర్హతలు గల అభ్యర్థులు సంభంధిత ధృవ పత్రాలతో ఆదర్శ పాఠశాలలో సోమ, మంగళ వారాలలో ఇంటర్వ్యూకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కోరారు.

## గౌడ సంఘం నూతన కమిటి ఎన్నిక

ఓదెల, ప్రభాత వార్త:

ఓదెల మండల కేంద్రంలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో శుక్రవారం జిల్లా ఇంచార్జీ పచ్చిమట్ల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఓదెల గౌడ సహకార సంఘం నూతన కమిటిని ఎన్నుకున్నారు. గౌడ సహకార సంఘం అధ్యక్షునిగా నాగపురి రవి, ఉపాధ్యక్షుడిగా ముంజల మహేందర్, డైరెక్టర్స్ గా చింతల పరుశురాం, నాగపురి పైడి రాజు, మాచర్ల శంకర్, గట్టు అనిల్, ముంజల మధు, మార్క చందు, పోతుగంటి మహేష్ లు ఎన్నికయ్యారు. సంఘం సభ్యులు ఎన్నికైనా నూతన కమిటిని శాలువాతో ఘనంగా సన్మానించారు.



# ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు





**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలుపై రివ్యూ**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో ఇందిరా మహిళా శక్తి యూనిట్ల గ్రౌండింగ్‌కు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి ప్రోగ్రాం అమలుపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణశ్రీతో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద నిర్దేశించిన 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి మండలాల వారీగా పురోగతి వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. మన జిల్లాలో మొత్తం 8569 వ్యాపార యూనిట్ల ఏర్పాటు లక్ష్యంగా కాగా, ఇప్పటి వరకు 3791 యూనిట్లు ఏర్పాటు చేశామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూపొందించిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కె.రవీందర్ రాథోడ్, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రవి కుమార్, డిపిఎం, ఎపిఎంలు, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

# టైడ్స్ వార్షిక సమావేశం

**- పాల్గొన్న కలెక్టర్ సందీప్ కుమార్ ఝా**





**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ సొసైటీ (టైడ్స్) వార్షిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో చైర్మన్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పాల్గొన్నారు. ఈ సందర్భంగా టైడ్స్‌లో 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఆర్థిక లావాదేవీలు, ఎంత మందికి శిక్షణ ఇచ్చారనే వివరాలపై చర్చించారు. గత ఏడాది మొత్తం 3,772 మందికి శిక్షణ ఇచ్చామని టైడ్స్ ప్రిన్సిపాల్ దురై మురుగన్ తెలిపారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో చేపట్టనున్న పనులపై అడిగి తెలుసుకున్నారు. అలాగే పది తీర్మాణాలు ప్రవేశ పెట్టగా, 8 ఆమోదించారు. ఈ సమావేశంలో సభ్యులు, సిబ్బంది తదితరులున్నారు.

# వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి





**గ్రామాలలో 30 సంవత్సరాలు పైబడిన వారికి బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించాలి**

**డెంగ్యూ బారిన పడకుండా గ్రామ పంచాయతీలలో ఫాగింగ్, శానిటేషన్‌తో పాటు లార్వాపై అవగాహన కల్పించాలి**

**ప్రభుత్వ ఆసుపత్రుల్లో గర్భిణీలు నార్మల్ డెలివరీ అయ్యే విధంగా ప్రోత్సహించాలి**

**జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా గ్రామ పంచాయతీలలో ఫాగింగ్,శానిటేషన్‌తో పాటు విషజ్వరాల గురించి అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు.శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో బిపి,షుగర్,సీజనల్ వ్యాధులైన టైఫాయిడ్,మలేరియా,డెంగ్యూ,చికెన్ గున్యా ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల పెంపు,క్యాన్సర్‌కు సంబంధించిన అంశాలపై వైద్య అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ హైపర్ టెన్షన్ పరంగా మెడికేషన్ ఏమి ఇస్తున్నారు,గ్రామాలలో 30 సంవత్సరాలుపై బడిన వారికి ఖచ్చితంగా బిపి.షుగర్ పరీక్షలు నిర్వహించాలని,గ్రామాలలో ప్రతి గురువారం పిహెచ్‌సి సెంటర్లలో ఓపి సేవలు నిర్వహించాలని తల తిప్పడం,కాళ్లు తిమ్మిర్లు రావడం ఉన్నట్లయితే వారికి ఈ వ్యాధుల పట్ల అవగాహన కల్పించాలని సూచించారు.ఫీవర్ సర్వే జరుగుతున్న మెడికల్ క్యాంప్‌లోనే ఇందుకు సంబంధించిన పరీక్షలు నిర్వహించాలని సమయం ఆదా అవుతుందని సూచించారు.గ్రామాలలో బిపి.షుగర్ పరీక్షలు ఏ విధంగా నిర్వహిస్తున్నారని కలెక్టర్ పిహెచ్‌సి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.డయాబెటీస్ కార్సినోమా మొదలగు వ్యాధులు పర్సంటేజ్ ప్రకారం రికార్డు చేయాల్సిందిగా ఆదేశించారు.గ్రామ పంచాయతీలలో డెంగ్యూ వాధి కీటకం ప్రబలకుండా ఎంపిడివోలు,ఎంపివోలు ఫాగింగ్ శానిటేషన్ నిర్వహిస్తారని,లార్వా ఏ విధంగా వృద్ధి చెందుతుందిఎన్ని రోజులు ఉంటుంది అనే దానిపై వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పించి ప్రజలను చైతన్యవంతులను చేయాలని తెలిపారు.రక్తకణాలు తక్కువ కాకుండా చూస్తూ మెరుగైన వైద్యం అందించాలని కలెక్టర్ అన్నారు.వృద్ధుల కీళ్ల నొప్పులు,మొదలగు వాటితో పిహెచ్‌సి సెంటర్లకు వస్తే వారికి ఏ విధమైన ట్రీట్‌మెంట్ అందిస్తారని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.మాతా శిశు సంరక్షణ కేంద్రం అందుబాటులో ఉంది అందులో నైపుణ్యం కలిగిన డాక్టర్స్ అందుబాటులో ఉన్నారని,నార్మల్ డెలివరీ ప్రభుత్వం ఆసుపత్రిలో ప్రసవం అయ్యేలా ప్రోత్సహించాలని సూచించారు.అనంతరం టెలిమానస్ 14416 ఫోమ్ బోర్డ్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా మానసిక సమస్యలతో బాధపడినట్లయితే 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తమ సమస్యలను విన్నవించినట్లయితే వారు తగిన సూచనలు సలహాలు అందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమం 24 గంటలు అందుబాటులో ఉంటుందని తెలిపారు.విద్యార్థులు పరీక్షల ఒత్తిడి వల్ల డిప్రెషన్‌కి లోనైనా మద్యపానానికి,మత్తు పదార్థాలకు బానిసలైన వారు ఎవరైనా ఈ టోల్ ఫ్రీనెంబర్‌కు కాల్ చేసి సమస్యను వివరించినట్లయితే సలహాలు సూచనలు ఇస్తారని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యారోగ్య శాఖ అదికారి డాక్టర్ సమీయుద్దీన్,డిప్యూటీ డిఎం హెచ్‌వో డాక్టర్ ఎన్.శ్రీనివాస్,జిల్లా ప్రోగ్రాం అధికారి ఎన్‌సిడి డాక్టర్ అర్చన,ప్రోగ్రాం ఆఫీసర్ ఎంహెచ్‌ఎన్ డాక్టర్ జైపాల్‌రెడ్డి,జిల్లాలోని మెడికల్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి

# తామంతా ఒక్కటై సంఘంగా ఏర్పాటు



**- రిటైర్డు పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజమౌళి గౌడ్**

**- రామగుండం సిపిని మర్యాదపూర్వకంగా కలిసిన రిటైర్డు పోలీసు అధికారుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:** సమస్యల పరిష్కారానికి తామంతా ఒక్కటై సంఘంగా ఏర్పాటు అయ్యామని రిటైర్డు పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజమౌళి గౌడ్ అన్నారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్‌ను రిటైర్డు పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజమౌళి గౌడ్, జాయింట్ సెక్రటరీ ఎండి.తహరుద్దీన్, రిటైర్డు పోలీసు అధికారులు మర్యాదపూర్వకంగా కలిసి వారి సమస్యలపై, రిటైర్డు అయిన పోలీసులు, అధికారులు వారికి రావాల్సిన సర్వీస్ బెనిఫిట్స్, పెండింగ్‌లో ఉన్నాయని సిపికి విన్నవించారు. దీనికి వెంటనే సానుకూలంగా స్పందించిన సిపి త్వరితగతిన సంబంధిత అధికారులతో మాట్లాడి బిల్స్ క్లియర్ అయ్యేలాగా చూస్తామని హామీ ఇచ్చారు. రిటైర్డు అయిన తమకు అనేక సమస్యలున్నాయని, వాటి సాధన కోసం సంఘటితంగా పోరాటం చేస్తామని రిటైర్డు పోలీసు అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సిహెచ్.రాజమౌళి గౌడ్ అన్నారు. సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులుగా రిటైర్డు సిఐ సిహెచ్.రాజమౌళి గౌడ్, జాయింట్ సెక్రటరీ ఎండి.తహరుద్దీన్ ఎన్నిక కావడం అభినందించగ్గ విషయమని సిపి అన్నారు.

# ప్రాథమిక ఆస్పత్రిని తనిఖీ చేసిన కలెక్టర్ సత్యప్రసాద్



**కథలాపూర్, ప్రభాతవార్త :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేసి, రికార్డులను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలోని ఓపీ సేవలు, రికార్డులు, ల్యాబ్ పనితీరు, ఐపీ, మెడికల్ ఫార్మసీల పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో వైద్య సేవలను మెరుగుపరచాలని, డాక్టర్లు సమయ పాలన పాటించాలని ఆదేశించారు. రోజుకు ఎన్ని ఓపీలు చూస్తున్నారని, ఆస్పత్రి పేషెంట్లకు శుభ్రమైన తాగునీరు అందిస్తున్నారని అడిగారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ, ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలన్నారు. ఆస్పత్రి డ్రైనేజీ వ్యవస్థను ప రిశీలించి, మురుగు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీని ఎప్పటికప్పుడు శుభ్రపరుచాలని వైద్యులకు సూచించారు. ఆయన వెంట ఆర్డీఓ శ్రీ నివాస్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సమియొద్దీన్, ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూలనపడ్డ ఫాగింగ్ యంత్రాలు

**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :** జగిత్యాల మండలంలోని చుట్టుప్రక్క గ్రామాలలో విషజ్వరాలు రోజురోజుకు పెరుగుతూనే న్నాయి.జిల్లా వ్యాప్తంగా ముప్పై గ్రామ పంచాయతీలు ఉండగా ఫాగింగ్ యంత్రాలు మూలన పడడంతో దోమలు ఎక్కువగా వ్యాపిస్తున్నాయి.దీంతో జనం జ్వరాలు బారిన పడుతున్నారు.దోమలు నివారణ పారిశుద్ధ్యం నియంత్రణ చర్యలు కరువవడం తో అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్న ట్లు ఆర్భాటం గా ప్రకటిస్తున్నా ఆచరణలో కనిపించడం లేదు.అని ఆయా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

